జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 13 సంచిక 302 విశాఖపట్నం ఆదివారం 18 జులై 2021 8 పేజీలు వెల : 5.00


# నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు పెద్దపీట




అమరావతి: ఏపీలో నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జాబితాను ప్రకటించారు. నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు 55 శాతం ప్రకటించడం గమనార్హం. మొత్తం 135 పోస్టుల్లో మహిళలకు 68, పురుషులకు 67 పోస్టులు కేటాయించారు. శ్రీకాకుళం జిల్లాలో 7 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 6 పోస్టులు, విజయనగరం జిల్లాలో 7 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 పోస్టులు, విశాఖ జిల్లాలో 10 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 పోస్టులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో 12 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 6 పోస్టులు, తూర్పుగోదావరి జిల్లాలో 17 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 9 పోస్టులు, కృష్ణా జిల్లాలో 10 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 6 పోస్టులు కేటాయించారు. గుంటూరు జిల్లాలో 9 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 6 పోస్టులు, ప్రకాశం జిల్లాలో 10 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 పోస్టులు, నెల్లూరు జిల్లాలో 10 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 పోస్టులు కేటాయించారు. కడప జిల్లాలో 11 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 6 పోస్టులు, కర్నూలు జిల్లాలో 10 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 పోస్టులు, అనంతపురం జిల్లాలో 10 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 పోస్టులు, చిత్తూరు జిల్లాలో 12 పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 7 పోస్టులను ప్రభుత్వం ప్రకటించింది.

**ఏపీలో నామినేటెడ్ పోస్టుల ప్రకటన**

ఏపీ టిడ్కో చైర్మన్‌గా జమ్మాన ప్రసన్నకుమార్
ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి
ఏపీ మారిటైం బోర్డు చైర్మన్‌గా వెంకట్‌రెడ్డి
ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రెడ్డి పద్మావతి
ఏపీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా గేదెల బంగారమ్మ
ఏపీ వీఎంఆర్‌డీఏ చైర్మన్‌గా అక్కరమాని విజయనిర్మల
ఏపీ బుడా చైర్మన్‌గా ఇంటి పార్వతి
కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా అడపా శేషు

(మిగతా 2లో..)

# అవి ప్రజలను చంపేస్తున్నాయి: జో బైడెన్



వాషింగ్టన్: కరోనాకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని అడ్డుకోవడంలో విఫలం చెందు తున్న సోషల్ మీడియా కంపెనీలు పరోక్షంగా ప్రజల మరణాలకు కారణమవుతున్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆరోపించారు. వ్యాక్సిన్లు వేసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటూ ఫేస్‌బుక్‌లో వస్తున్న తప్పుడు వార్తలపై అమెరికా సర్జన్ జనరల్ వివేక్ మూర్తి గురువారం స్పందించారు.కరోనా సంబంధిత అన్ని సమస్యలను టీకా ద్వారా నివారించవచ్చని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో బైడెన్ దీనిపై స్పందించారు. ఫేస్‌బుక్‌లాంటి ప్లాట్‌ఫాంలకు మీరు ఏం చెప్పాలనుకుంటున్నారని మీడియా బైడెన్ ప్రశ్నించింది. అందుకు ఆయన సమాధానంగా.. ఆయా కంపెనీలు (మిగతా 2లో..)

# ‘కృష్ణా జలాల పునఃపంపిణీ’ అసాధ్యం!



ఆలమూరు : ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ1) కేటాయించిన కృష్ణా నదీ జలాలను అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ)1956 సెక్షన్3 ప్రకారం పునఃపంపిణీ చేయడం సాధ్యమవుతుందా? ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014 ప్రకారం బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలను పునఃపంపణీ చేయడం చట్టబద్ధమేనా? అనే ప్రశ్నలకు కానే కాదని న్యాయ, నీటి పారుదల రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ1956 చట్టంలో సెక్షన్4(2), సెక్షన్6(2) ప్రకారం ట్రిబ్యునల్ జారీ చేసిన తీర్పే అంతిమం అని, అది సుప్రీంకోర్టు డిక్రీతో సమానమని.. దాన్ని పునఃసమీక్షించే అధికారం ఎవరికీ లేదని చెబుతున్నారు. కృష్ణా నదీ జలాల్లో 75 శాతం లభ్యత ఆధారంగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 2,130 టీఎంసీలను బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ2) ముట్టుకోక పోవడానికి అదే కారణమని ఎత్తిచూపుతున్నారు. 75 శాతం, 65 శాతం లభ్యత మధ్య ఉన్న 163 టీఎంసీలు, మిగులు జలాలు 285 వెరసి 448 టీఎంసీలను మాత్రమే అదనంగా మూడు రాష్ట్రాలకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ పంపిణీ చేసిందని గుర్తు చేస్తున్నారు. తెలంగాణ సర్కార్ చేసిన ప్రతిపాదనపై న్యాయ శాఖ వెల్లడించే అభిప్రాయం ఆధారంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర జల్ శక్తి శాఖ అదనపు కార్యదర్శి సంజయ్ అవస్థి శుక్రవారం స్పష్టం చేయడమే అందుకు తార్కాణమని చెబుతున్నారు.

పునఃపంపిణీ చేయాలంటున్న తెలంగాణ

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రయోజనాలకు తగ్గట్టుగా వాదనలు విన్పించలేదని.. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన (మిగతా 2లో..)



## ‘లోకాయుక్త’ను ఏపీకి తరలించాలి

అమరావతి: హైదరాబాద్‌లో ఉన్న రాష్ట్ర లోకాయుక్త కార్యాలయాన్ని విజయవాడకు తరలించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. లోకాయుక్త కార్యాలయాన్ని విజయవాడ ఆర్ అండ్ బీ భవనంలో ఏర్పాటు చేసేలా (మిగతా 2లో..)

# పల్లె.. పల్లెకు.. జగనన్న పచ్చతోరణం



తిరుపతి రూరల్: జగనన్న పచ్చతోరణం కార్యక్రమం కింద 10 లక్షల పూలు, పండ్ల చెట్ల ఉచిత పంపిణీకి ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటికి నిమ్మ, దానిమ్మ, జామ, ఉసిరి, బత్తాయి, దబ్బ, సీతాఫలం, సపోటా వంటి పండ్ల చెట్లతో పాటు, మందారం, నందివర్ధనం, గన్నేరు, టెకోమో, పారిజాతాల్లో వారికి నచ్చిన నాలుగు మొక్కలను అందజేశారు. పలువురికి మొక్కలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ సంకల్పించినట్లుగా ప్రతి పల్లె, వీధి, ఇల్లు.. పూలు, పండ్ల చెట్లతో కళకళలాడాలన్నారు. ఉచితంగా ఇస్తున్న ఈ పూలు, పండ్ల చెట్లను పెంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఏటా 20 కోట్ల మొక్కలు నాటాలని ముఖ్యమంత్రి సంకల్పించారని, రాష్ట్రంలో పచ్చదనాన్ని, పర్యావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు పచ్చతోరణం కార్యక్రమంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని తెలియజేశారు. నాటిన మొక్కల పర్యవేక్షణ బాధ్యతలను గ్రామ పంచాయతీలకు అప్పగిస్తూ ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని చెప్పారు.

# నా రాజీనామా వార్తలన్నీ పుకార్లే: యడియూరప్ప



బెంగళూరు: కర్ణాటక సీఎంగా కొనసాగాలని బీజేపీ కేంద్ర నాయకత్వం తనను కోరిందని బీఎస్ యడియూరప్ప వెల్లడించారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో జరిగిన భేటీల్లో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడి అంశమే చర్చకు రాలేదన్నారు. శుక్రవారం ప్రధాని మోదీతో సమావేశమై రాష్ట్రంలో పరిస్థితులు, వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు గురించి చర్చించినట్లు ఆయన చెప్పారు. శనివారం ఉదయం ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. వచ్చే ఆగస్టు మొదటి వారంలో మరో సారి ఢిల్లీకి వస్తానని చెప్పారు. తను రాజీనామా చేయనున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందిస్తూ.. సామాజిక మాధ్యమాల్లో ఈ మేరకు తప్పుడు ప్రచారం జరిగిందన్నారు. ‘ఢిల్లీకి వచ్చి పార్టీ పెద్దలతో భేటీ కావడంతో తప్పు లేదు, అంతమాత్రా న రాజీనామా చేస్తున్నట్లు కాదు, ఆ పరిస్థితే రాలేదు’ అని ఆయన అన్నా రు. వచ్చే ఎన్నికల వరకు కర్ణాటక సీఎంగా కొనసాగుతాననీ, రాష్ట్రంలో తమ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం తథ్యమన్నారు.

(మిగతా 2లో..)




స్నేహా

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

## 'లోకాయుక్త'ను ఏపీకి తరలించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు ఇవ్వాలంటూ న్యాయవాది వై.సోమరాజు ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జీఏడీ ముఖ్యకార్యదర్శి, లోకాయుక్త రిజిస్ట్రార్ తదితరులను ప్రతివాదులుగా పేర్కొన్నారు. '2019 మేలో లోకాయుక్త, ఉప లోకాయుక్త డిప్యూటీ రిజిస్ట్రార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఉద్యోగులు, పోస్టుల విభజన చేపట్టాలని కోరారు. విజయవాడ ఆర్ అండ్ బీ భవనంలో కార్యాలయాన్ని కేటాయించాలని కోరారు. ప్రభుత్వం ఈ అభ్యర్థనను ఆమోదించింది. ఆర్ అండ్ బీ భవనంలో గదులు కూడా కేటాయించింది. విజయవాడలో లోకాయుక్త, ఉప లోకాయుక్త కార్యాలయం నిర్మాణంలో ఉందని, ఇది పూర్తయ్యే వరకు లోకాయుక్త, ఉప లోకాయుక్త కార్యాలయం హైదరాబాద్ నుంచి పనిచేస్తుందంటూ ప్రభుత్వం 2019 సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చింది. అప్పటి నుంచి లోకాయుక్త హైదరాబాద్ నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తోంది. లోకాయుక్త ముందు ఫిర్యాదులు దాఖలు చేయడానికి హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫిర్యాదుదారులే న్యాయవాది సాయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. రాష్ట్ర విభజన తరువాత ప్రభుత్వ కార్యాలయాలన్నీ కృష్ణా, గుంటూరు జిల్లాలకు తరలి వచ్చాయి. హైకోర్టు కూడా అమరావతి నుంచి కార్యకలాపాలు నిర్వర్తిస్తోంది. లోకాయుక్త కార్యాలయం విజయవాడలో ఉంటే ఫిర్యాదుదారులకు, అధికారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని హైదరాబాద్‌లో ఉన్న లోకాయుక్త కార్యాలయాన్ని విజయవాడకు తరలించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించండి.'అని సోమరాజు తన పిటిషన్‌లో కోర్టును కోరారు.

## అవి ప్రజలను చంపేస్తున్నాయి: జో బైడెన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలను చంపేస్తున్నాయని అన్నారు. వ్యాక్సిన్లు వేసుకోవడం వల్ల ఏ ప్రమాదం లేదని, టీకా ఇంకా తీసుకోని వారి మధ్యే కరోనా వ్యాపించి ఉందని ఆయన పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసకోవాల్సి వస్తుందని సర్జన్ జనరల్ వివేక్ హెచ్చరించారు. దీనిపై ఫేస్‌బుక్ అధికార ప్రతినిధి డానీ లీవర్ స్పందించారు. వారు చేసే ఆరోపణల పట్ల తమ దృష్టిని నిలపబోమని చెప్పారు.వ్యాక్సిన్‌లు, కోవిడ్19 గురించి ఫేస్‌బుక్ ఇచ్చిన అధికారిక సమాచారాన్ని ఇప్పటివరకూ 200 కోట్ల మంది ప్రజలు చూశారని అన్నారు. అమెరికాలో 33 లక్షల మంది ఫేస్‌బుక్ తయారు చేసిన వ్యాక్సిన్ ఫైండర్ టూల్ ఉపయోగించుకొని వ్యాక్సినేషన్ చేయించుకున్నారని సమాధాన మిచ్చారు. ఈ విధంగా ఫేస్‌బుక్ ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. మరోవైపు ట్విట్టర్ తమ ప్లాట్‌ఫాంపై ఓ పోస్టు పెట్టింది. కోవిడ్ 19 ప్రబలుతున్న ఈ సమయంలో అధికారిక సమాచారాన్ని పంచుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని అందులో పేర్కొంది.

## నా రాజీనామా వార్తలన్నీ పుకార్లే: యడియూరప్ప

(మొదటి పేజీ తరువాయి)


తమిళనాడుతో తలెత్తిన జలవివాదంపైనా ప్రధానితో చర్చించినట్లు యడ్డి తెలిపారు. కావేరీ నదిపై తలపెట్టిన మేకెదాటు పథకం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలని కోరానన్నారు. ఇదే విషయంపై కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కూడా భేటీ అయి చర్చించానన్నారు. కాగా, హోం మంత్రి అపాయింట్‌మెంట్ ఖరారు కాకపోవడంతో, బెంగళూరుకు రావడానికి యడియూరప్ప ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. అంతలోనే హోం మంత్రి అమిత్‌షా నుంచి పిలుపు రావడంతో వెళ్లి అరగంటపాటు ఆయనతో భేటీ అయ్యారు.

## నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

మహిళా కో ఆపరేటివ్ ఫైనాన్స్ చైర్మన్‌గా హేమమాలిని
రాష్ట్ర మైనార్టీ విభాగం చైర్మన్‌గా జాన్ వెస్లీ
ఏపీ ఎండీసీ చైర్మన్‌గా సమీమ్ అస్లాం
బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా సుధాకర్
ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మొండితోక కృష్ణ
ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి పుణ్యసుశీల
ఏపీ గ్రీనింగ్ బ్యూటీ కార్పొరేషన్ చైర్మన్‌గా రామారావు
ఏపీ సామాజిక న్యాయ సలహాదారుగా జూపూడి ప్రభాకర్‌రావు
డీసీసీబీ చైర్మన్‌గా నెక్కల నాయుడుబాబు
డీసీఎంఎస్ చైర్మన్‌గా అవనపు భావన
తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నరమల్లి పద్మజ
ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా నసీర్ అహ్మద్
కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా తుమ్మల చంద్రశేఖర్
క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా పాతపాటి సర్రాజు
లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్‌గా దయ్యాల నవీన్‌బాబు
నెడ్‌క్యాప్ చైర్మన్‌గా కేకే రాజు
సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్‌గా పిల్లంగొల్ల శ్రీలక్ష్మి
రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కనుమూరి సుబ్బరాజు
పశ్చిమ డెల్టా బోర్డు చైర్మన్‌గా గంజిమాల దేవి
ఏలేశ్వరం డెవలప్‌మెంట్ బోర్డు చైర్ పర్సన్‌గా శైలజ
ఏపీఐఐసీ చైర్మన్‌గా మెట్టు గోవిందరెడ్డి

## ప్రకాశం జిల్లా డి. సి. యం. ఎస్. చైర్మన్ శ్రీమతి రావి పద్మావతి



ప్రకాశం జిల్లా డి.సి.యం.ఎస్. నూతన చైర్మన్ గా పర్చూరు అసెంబ్లీ నియోజక వర్గ, అడుసుమల్లి గ్రామానికి చెందిన వైసిపి మహిళా నాయకులు శ్రీమతి రావి పద్మావతి నియమించబడ్డారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకాశం జిల్లా పదవులలో రావి పద్మావతి పేరుండటంతో నియోజకవర్గ ప్రజలు ఆనందాన్ని ప్రకటించారు. మొదటి నుండి వైసిపి కుటుంబంగా నియోజకవర్గంలో గుర్తింపు కలిగిన రావి రామనాథం బాబు అడుగు జాడలలో నడిచిన ఆదర్శ మహిళ శ్రీమతి రావి పద్మావతి. వైసిపి పార్టీని పర్చూరు నియోజకవర్గంలో గడప గడపకు తీసుకు వెళ్లడంలో ఈమె కృషి వున్నది. నియోజక వర్గంలో ప్రతి కార్యకర్తకు అన్నం పెట్టే అమ్మ పద్మావతి. తన ఇంటికి నిత్యం అనేక పనుల కోసం వచ్చే ప్రజలకు కూడా అన్నం వడ్డిస్తుంది. ఈమెకు తగిన పదవి దక్కటం పర్చూరు నియోజకవర్గం లోని బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, మహిళలందరూ సంతోషంగా వున్నారు.

# 'కృష్ణా జలాల పునఃపంపిణీ' అసాధ్యం!

(మొదటి పేజీ తరువాయి)

జలాలను పునఃపంపిణీ చేయాలని 2014 జూలై 14న కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. దీనిపై అభిప్రాయం చెప్పాలంటూ 2015 మే 1న ఏపీ ప్రభుత్వానికి కేంద్రం లేఖ రాసింది. ఐఎస్‌ఆర్‌డబ్ల్యూడీ1956 చట్టంలో సెక్షన్6(2) ప్రకారం.. బచావత్ ట్రిబ్యునల్ తీర్పును పునఃసమీక్షించడం చట్టవిరుద్ధమని నాటి ఏపీ జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ కేంద్రానికి తేల్చి చెబుతూ ప్రత్యుత్తరమిచ్చారు. ఈ క్రమంలోనే గతేడాది అక్టోబర్ 20న జరిగిన అపెక్స్ కౌన్సిల్ రెండో సమావేశంలో ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన జలాలను సెక్షన్3 ప్రకారం రెండు రాష్ట్రాలకు పునఃపంపిణీ చేయాలని తెలంగాణ సీఎం కేసీఆర్ కోరారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ సెక్షన్5(2) కింద ముసాయిదా, 5(3) కింద కేంద్రానికి ఇచ్చిన తుది నివేదికను సవాల్ చేసన్తూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను ఉపసంహరించుకుని.. ప్రతిపాదన పంపితే న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని, తుది నిర్ణయం తీసుకుంటామని కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ స్పష్టం చేశారు. ఆ మేరకు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను జూన్ 9న తెలంగాణ సర్కార్ ఉపసంహరించుకుంది. సెక్షన్3 ప్రకారం బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నీటిని ఇరు రాష్ట్రాలకు పునఃపంపిణీ చేయాలని కోరుతూ జూన్ 14న కేంద్రానికి లేఖ రాసింది. దీనిపై కేంద్ర జల్ శక్తి శాఖ.. న్యాయ శాఖ అభిప్రాయం కోరింది.

**ఇప్పటికే తేల్చి చెప్పిన కేంద్రం**

విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాష్ట్రానికి పంపిణీ చేసిన కృష్ణా జలాలను ఇరు రాష్ట్రాలకు పంపిణీ చేసేందుకు 2014 నుంచే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కసరత్తు ప్రారంభించింది. రెండు రాష్ట్రాలకు కాకుండా.. నాలుగు రాష్ట్రాలు అంటే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య నదీ జలాలను పంపిణీ చేయాలని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఏపీ, తెలంగాణ సర్కార్‌లు కోరాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని ట్రిబ్యునల్ కోరింది. విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాష్ట్రానికి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కేటాయించిన జలాలను రెండు రాష్ట్రాలకు పంచడానికే ట్రిబ్యునల్ గడువును పొడిగించామే తప్ప.. నాలుగు రాష్ట్రాలకు పంపిణీ చేయడానికి కాదని స్పష్టం చేస్తూ కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. దాంతో.. ఉమ్మడి రాష్ట్రాలకు కేటాయించిన నీటిని రెండు రాష్ట్రాలకే పంపిణీ చేస్తామని 2016 అక్టోబర్ 19న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తేల్చి చెప్పింది. ఆ మేరకు గత ఐదేళ్లుగా విచారణ చేస్తోంది.

**కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు కష్టమే**

బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన జలాలను సెక్షన్3 రెండు రాష్ట్రాలకు పునఃపంపిణీ చేయాలని తెలంగాణ సర్కార్ రాసిన లేఖను కేంద్రం పరిగణనలోకి తీసుకుని కొత్త ట్రిబ్యునల్ వేయాలంటే.. బేసిన్ పరిధిలోని నాలుగు రాష్ట్రాల అభిప్రాయం తీసుకోవాలి. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013 నవంబర్ 19న ఇచ్చిన తుది నివేదికను సెక్షన్6(2) ప్రకారం నోటిఫై చేయాలని ఇప్పటికే మహారాష్ట్ర, కర్ణాటకలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ నీటి పంపకాలకు కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుకు ఆ రెండు రాష్ట్రాలు అంగీకరించే అవకాశం లేదు. ఇక రెండు రాష్ట్రాల మధ్య పునఃపంపిణీకి ఆంధ్రప్రదేశ్ సర్కార్ అంగీకరించే ప్రశ్నే లేదు. కాదూ కూడదని కేంద్రం కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తే మిగతా మూడు రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఖాయం. ఈ నేపథ్యంలో కేంద్రం కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**అప్పుడో మాట.. ఇప్పుడో మాట**

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్.. బేసిన్ పరిధిలోని మూడు రాష్ట్రాలకూ 2,578 టీఎంసీలను పంపిణీ చేస్తూ 2020 డిసెంబర్ 30న సెక్షన్5(2) కింద ముసాయిదా, 2013 నవంబర్ 29న సెక్షన్5(3) కింద తుది నివేదికను కేంద్రానికి ఇచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన నికర జలాలు 811 టీఎంసీలకు అదనంగా 194 టీఎంసీలను బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కేటాయించింది. ఈ నివేదికలను ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేసింది. విభజన తర్వాత తెలంగాణ సర్కార్ కూడా వాటికి వ్యతిరేకంగా స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేసింది. దాంతో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పును ఇప్పటిదాకా కేంద్రం నోటిఫై చేయలేదు. విభజన నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడానికి విభజన చట్టంలో సెక్షన్89 ప్రకారం ఆ ట్రిబ్యునల్ గడువును పొడిగించింది.

రెండు రాష్ట్రాలు ఏర్పాటయ్యేనాటి కంటే ముందు అంటే 2014 జూన్ 2కు ముందు ప్రాజెక్టుల వారీగా నీటిని కేటాయిస్తూ తీర్పు ఇస్తూ ట్రిబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వులకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉండాలని విభజన చట్టంలో సెక్షన్89 స్పష్టం చేసింది. విభజన చట్టంలో 11వ షెడ్యూల్‌లో సెక్షన్85(7)(ఈ)/4 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టుల వారీగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలు అలానే కొనసాగించాలి. ఈ దృష్ట్యా 2014 జూలై 14న సెక్షన్3 ప్రకారం పునఃపంపిణీ చేయాలని రాసిన లేఖను పక్కన పెట్టి, ఆంధ్రప్రదేశ్‌కు 512.04, తెలంగాణకు 298.96 టీఎంసీలను కేటాయిస్తూ కేంద్రం చేసిన సర్దుబాటు ఒప్పందాన్ని అంగీకరిస్తూ తెలంగాణ సర్కార్ సంతకం చేసిందని నిపుణులు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ఈ ఒప్పందాన్ని విస్మరించి.. సెక్షన్3 ప్రకారం పునఃపంపిణీ చేయాలని తెలంగాణ సర్కార్ పాత పల్లవిని కొత్తగా అందుకుంది. దీని వెనుక కారణాలు ఏమై ఉంటాయన్నది బహిరంగ రహస్యమేనని న్యాయ, నీటి పారుదల రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**బచావత్ ట్రిబ్యునల్ తీర్పు పునఃసమీక్ష చట్టవిరుద్ధం**

కృష్ణా నదీ జలాలను బేసిన్ పరిధిలోని మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లకు పంపిణీ చేయడానికి కేంద్రం 1969 ఏప్రిల్ 10న బచావత్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. 75 శాతం నీటి లభ్యత ఆధారంగా కృష్ణా నదిలో 2,060.. పునరుత్పత్తి 70 టీఎంసీలతో కలిపి 2,130 టీఎంసీలు ఉంటాయని అంచనా వేసింది. వాటిలో మహారాష్ట్రకు 585, కర్ణాటకకు 734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీలు కేటాయిస్తూ 1976 మే 31న తుది తీర్పు ఇచ్చింది. ఇందులో 749.16 టీఎంసీలతో 1971 మే 7న కుదిరిన అంతర్రాష్ట్ర ఒప్పందం మేరకు చేపట్టిన ప్రాజెక్టులకు రక్షణ కల్పించింది. వీటికి అదనంగా 50.84 టీఎంసీలను కేటాయించింది.

ఇందులో తెలంగాణ ప్రాంతంలో ప్రతిపాదన దశలో ఉన్న జూరాల ప్రాజెక్టుకు 17.84, శ్రీశైలం ప్రాజెక్టులో ఆవిరి నష్టాల కింద 33 టీఎంసీలను కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా కేటాయించిన జలాల్లో రాయలసీమకు 144.70, కోస్తాకు 387.34, తెలంగాణకు 278.96 టీఎంసీలు దక్కాయి. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో మిగిలిన 30 టీఎంసీల్లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని భీమా ఎత్తిపోతలకు 20 టీఎంసీలు కేటాయించడంతో కోస్తాకు నీటి వాటా 367.34 టీఎంసీలకు తగ్గి.. తెలంగాణ వాటా 298.96 టీఎంసీలకు చేరుకుందని నీటిపారుదల రంగ నిపుణులు ఎత్తిచూపుతున్నారు.

వీటిని పరిగణనలోకి తీసుకుంటే 811 టీఎంసీల్లో ఏపీ వాటా 512.04, తెలంగాణ వాటా 298.96 టీఎంసీలు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ 1956 చట్టానికి 2002 ఆగస్టు 6న కేంద్రం చేసిన సవరణ ప్రకారం.. ఈ సవరణకు ముందు జల వివాదాన్ని పరిష్కరిస్తూ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించడానికి వీల్లేదు. ఈ సవరణ కంటే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ముందు వెలువడింది కాబట్టి.. అదే అంతిమమని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెక్షన్3 ప్రకారం ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీలను పునఃపంపిణీ చేయడం సాధ్యం కానే కాదని స్పష్టం చేస్తున్నారు.

# వజ్రాల వేటలో బహుదూరపు బాటసారులు

డా. యం. సురేష్ బాబు, అధ్యక్షులు, గౌతమ్ బుద్ధా డెవెలప్మెంట్ సొసైటీ









అనంతపురం, జులై 17, ప్రజాపాలన ప్రతినిధి: పొలంలో కలుపు తీస్తున్నారు అనుకుంటే పొరపాటే, లేదా ఏదైనా పడిపోయిన వాటినివెతుకుతున్నారా ? పని చేస్తున్నారా అంటే - దీనికిసమాధానం ఒక్కటే వారు ఖరీదైన వజ్రాల కోసం వెతుకుతున్నారు. ఈ రెండు నెలలల్లో ఇక్కడ ఈ ప్రాంతంలో కొన్ని వేల మంది సంచరిచారుఅంటే అనుమానమే, కానీ ఇది పచ్చి నిజం సూర్యోదయం కు ముందేఆటోలలో, కార్లలో, ద్విచక్రవాహనాలలో టిఫిన్ కారియర్లతోచేరుకొని రాత్రి ఎనిమిది గంటల వరకు వీరి అన్వేషణ కొనసాగుతుంది. ఎవరికైనా ఏమైనా దొరికిందా అంటే - అవును ఈ వారం ఒక విలువైన రాయి విలువ ఎంతనుకుంటున్నారు - ఒక్క కోటి ఇరభైలక్షలు. ఇది చెరువు తండా, ఎర్రగుడి, జొన్నగిరి, తుగ్గలి, బసినేపల్లి లో నిత్యం జరిగే అన్వేషణ. సుదూర ప్రాంతాలనుండి వజ్రాల అన్వేషణకువస్తున్నారు. గుత్తి లోని లాడ్జీలలో, రైల్వే స్టేషన్ లో బస చేసి పొద్దున వీరి పయనం, ఎండనక, వాననక నిత్యం అన్వేషణ లో నిమగ్నం అవుతున్నారు. గుంటూరు, మాచర్ల, సింగరాయకొండ, గుడివాడ, మార్కాపురం, పొదిలి, ఒంగోలు, గిద్దలూరు నుండిప్రజలు వస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ అన్వేషణ జూన్ మాసం నుండి మొదలై సెప్టెంబర్ వరకు కొనసాగుతుంది. రాత్రి పూటకూడా సెల్ ఫోన్ లైట్లు టార్చిలైట్లువేసుకుని వెదుకుతున్నారు. వీరి గమనం సార్థకమవుతుంది గమ్యాన్ని చేరినప్పుడే అంటూ నిత్యాన్వేషణలో ఉంటున్నారు. మహిళా కూలీల అదృష్టం..కర్నూలు జిల్లాలోని తుగ్గలి, మద్దికెర మండలాల్లో తొలకరి వర్షాల సమయంలో వజ్రాల వేట చాలా ఏళ్లుగా కొనసాగుతున్నది. వర్షాలకు ఇక్కడి భూముల్లో వజ్రాలు మెరుస్తుంటాయి. దీంతో సూర్యోదయం కాగానే జనం తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పొలాల్లో వాలి పోతుంటారు. తాజాగా తుగ్గలి మండలం జొన్నగిరిలో రెండు వజ్రాలు లభ్యమయ్యాయి. బొప్పాయి తోటలో కలుపు తొలగిస్తున్న మహిళా కూలీకి వజ్రం దొరికింది. ఆ వజ్రాన్ని ఓ వ్యాపారి రూ.70 వేలకు కొనుగోలు చేశాడు. అలాగే పొలంలో వ్యవసాయ పనులు చేస్తున్న మరో మహిళా కూలికి వజ్రం లభ్యం అవగా.. పెరవలికి చెందిన వ్యాపారికి రూ.40 వేలకు అమ్మినట్లు తెలుస్తోంది.రాయల కాలంలో ఇక్కడ రత్నాలు, వజ్రాలను రాశులుగా పోసి అమ్మే వారని నానుడి. జొన్నగిరిని స్వర్ణగిరి అని పిలిచే వారని చెబుతారు. అశోకుడు జొన్నగిరికి రెండు కిలోమీటర్ల దూరంలో కొండలో పెద్ద బండరాళ్లపై శాసనాలను చెక్కించారు. ప్రధానంగా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, చిన్న జొన్నగిరి, రామాపురం, జి.ఎర్రగుడి, గిరిజన తండాలు, పగిడిరాయి, బొల్లవానిపల్లి, ఉప్పర్లపల్లి, పి.కొత్తూరు, చెన్నంపల్లి, గిరిగెట్ల, తుగ్గలి, ఉసేనాపురం, రాంపల్లి, రామలింగాయపల్లితో పాటు మద్దికెర మండలంలో పెరవలి, బసినేపల్లి ప్రాంతాల్లో వజ్రాలు లభ్యమవుతుంటాయి.

ఇక్కడి రైతులు జన సమూహాలను కట్టడి చేయలేక ఎన్నో సందర్భాలలోపోలీసులనుఆశ్రయించారు అయినాఫలితం లేదు, వీరిఅన్వేషణ పట్టు వదలని విక్రమార్కుడి స్థాయి దాటిపోయింది.





# కారంచేడు పంచాయితీలో.. ప్రత్యేక ... స్వాహా....!?

- వినూత్న రీతిలో సచివాలయం వద్ద సర్పంచ్, వార్డు మెంబర్ల నిరసన
- 90 లక్షలకు పైగా అవకతవకలు - శానిటరీ మేస్త్రి ఖాతాలోకి లక్షల్లో నగదు
- జూనియర్ అసిస్టెంట్ పేరుతో అభివృద్ధి పనులు
- లక్షల్లో ఇంటిపనులు వసూలు - ప్రభుత్వ ఖజానాలో జమ కానీ నిధులు
- చేసేది పంచాయితీలో ఉద్యోగం - ఉపాధి హామీ పనుల్లో కూలీలుగా నమోదు
- ప్రత్యేక అధికారుల పాలనలో.. ఆసక్తికర విషయాల వెలుగులోకి...
- రికార్డులు అప్పగించాలని సర్పంచి శివపార్వతి డిమాండ్



కారంచేడు(ఒంగోలు) : కంచే చేను మేసిన చందంగా, ప్రభుత్వ ఖజానాను కాపాడాల్సిన "ప్రత్యేక" అధికారులే, పంచాయతీ నిధులను స్వాహా చేశారని, కారంచేడు సర్పంచ్ శివపార్వతి ఆరోపించారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద, సర్పంచ్ శివపార్వతి పంచాయతీ పనుల కు సంబంధించి, మెజర్మెంట్ బుక్స్(ఎంబీలు), వేతనాలకు సంబంధించిన రికార్డులు ఇవ్వాలని ఆందోళన నిర్వహించారు. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో, ప్రభుత్వం పంచాయతీలలో పాలన సరిగ్గా జరిగేందుకు ప్రత్యేక అధికారులను నియమించిందని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే, లక్షలాది రూపాయలను కాజేశారని, ఆధారాలతో సహా మండల అధికారులకు, జిల్లా పంచాయతీ అధికారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆమె వాపోయారు. దీంతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. రెండు ఏళ్ళ పాలనలో కారంచేడు పంచాయితీలో సరిగ్గా రూ. 90 లక్షల నిధుల గోల్ మాల్ జరిగిందని ఆమె వెల్లడించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య ప్రత్యేక అధికారి కే శివ నాగ ప్రసాద్ లు గ్రామపంచాయతీలో ఏలాంటి అభివృద్ధి చేయకుండా తప్పుడు బిల్లులతో నిధులను దారి మళ్లించారని ఆమె ఆరోపించారు. గ్రామపంచాయతీ సాధారణ నిధుల్లో అభివృద్ధి పనుల పేరుతో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ ఖాతాలో..... నిధులు జమ చేశారని ఆమె పేర్కొన్నారు. అలాగే శానిటరీ మేస్త్రి ఖాతాలు 31 లక్షలకు పైగా నిధులు జమ చేశారని తెలిపారు. పంచాయతీ అభివృద్ధి పనులు పంచాయతీ సిబ్బంది ,పారిశుద్ధ్య కార్మికులు, చెరువు కాపలాదారుడు, స్లీవర్ ఖాతాలలో లక్షలాది రూపాయలు జమ కావడంపై అవకతవకలు జరిగినట్లు అనుమానం వచ్చిందని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి రికార్డ్స్, మినిట్స్ బుక్స్,ఎజెండా అంశాలకు ,బిల్స్ ఇవ్వాలని పంచాయతీ ఈవో ను కోరగా నాన్చుడు ధోరణి వ్యవహరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. లక్షల రూపాయల నిధులను ఆన్లైన్లో మాత్రం జీతాలు చెల్లించినట్లు చూపి అవకతవకలకు పాల్పడ్డారు. పంచాయతీ లో పనిచేస్తున్న శానిటరీ వర్కర్లు, ఓవైపు ప్రభుత్వం వేతనాలు తీసుకుంటూ, మరోవైపు ఉపాధి హామీ పనులు చేస్తున్నట్లు రికార్డుల్లో నమోదు చేసి, అక్కడ సైతం ఉపాధి నిధులు కాజేస్తున్నట్లు ఆమె ఆరోపించారు.

**- నిబంధనలు తుంగలో తొక్కి...**

పంచాయతీరాజ్ నిబంధనల ప్రకారం, అభివృద్ధి పనులకు సంబంధించి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ లు నిర్వహించాల్సి ఉండగా, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ పేరుతో నిధులు డ్రా చేశారు. గ్రామపంచాయతీ పర్మినెంటు ఉద్యోగులకు, స్లీపర్లకు జీతభత్యాలు నేరుగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు సైతం, వారి వారి ఖాతాలో చెల్లించాల్సి ఉంటుంది. దీనికి విరుద్ధంగా సానిటరీ మేస్త్రి పేరుతో నిధులు విడుదల చేసి డ్రా చేశారు.

**- ట్రెజరీ లో సైతం మేనేజ్....**

అన్నీ సక్రమంగా ఉన్న అది లేదు ఇది లేదు అంటూ, కొర్రీలు పెట్టే ట్రెజరీ అధికారులు సైతం, ప్రత్యేక స్వాహా లో భాగస్వాములు అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి బిల్లును స్క్రిప్ట్ చేయాల్సిన సబ్ ట్రెజరీ అధికారులు, ప్రభుత్వ అధికారుల పేరుతో అభివృద్ధి పనులు చేసినట్లు బిల్లులు అందిస్తే, వాటిని తిరస్కరించకుండా ఆమోదించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**- ఇంటి పన్నులు లక్షల్లో...**

గ్రామపంచాయతీ సంబంధించిన ఇంటి పన్నులు, ఇతర పన్నులు, లక్షల్లో వసూలు చేసిన అధికారులు, ప్రభుత్వ ఖజానాలో జమ చేయ లేదని ఆమె ఆరోపించారు. పన్నులు వసూలు చేసిన మరుసటి రోజే, ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని కానీ నెలలు గడుస్తున్నా, ప్రయోజనాల కోసం నిధులు వాడుకున్నారని ఆమె పేర్కొన్నారు. పంచాయతీ అభివృద్ధి కోసం ప్రజలందరూ, స్వచ్ఛంధంగా లక్షలాది రూపాయలు పన్నులు చెల్లిస్తే, అధికారులు మాత్రం నిధులు జమ చేయలేదని ఆమె ఆరోపించారు.

**- నిధుల గోల్ మాల్ ఇలా:**

నిబంధనలకు విరుద్ధంగా, 2020-21సంవత్సరానికి,సంబంధించి మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ గా, 010 పద్దు కింద జీతం పొందుతున్న కంప.విమల పేరుతో పంచాయతీ అభివృద్ధి పనులు చేసినట్లు చూపుతూ, ఆమె అకౌంట్ లోకి రూ.11,15,731 లను జమ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో 010 పద్దు కింద జీతాలు పొందుతున్న, బిల్ కలెక్టర్ గోపిరాజు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఆయన 2019-20సంవత్సరంలో, కాంట్రాక్టు పనులు చేసినట్లు రూ.24,51,135 లను జమ చేశారు. అలాగే స్వీపర్ల టెండర్లు ఆయన పాడినట్లుగా వారి జీతాలు కూడా అకౌంట్లో జమ చేశారు.గ్రామపంచాయతీ శానిటరీ మేస్త్రి విధులు నిర్వహిస్తున్న, గర్నెపూడి ప్రసాదు 2020-21 సంవత్సరం లో కాంట్రాక్టు పనులు చేసినట్లు, స్వీపర్ల జీతాల క్రింద మొత్తం రూ.31,14,977లు జమ చేశారు.ఆయన కార్యాలయ విధులకు హాజరు కాకుండా [illegible] చూపారు.ఆయనతోపాటు స్వీపర్ల కూడా విధులకు హాజరైనట్లు, రికార్డుల్లో రాసి జీతాలు డ్రా చేశారు.కారంచేడు పంచాయతీ కాంట్రాక్టు చెరువు కాపలాదారులుగా పనిచేస్తున్న కరీముల్లా పేరుతో, 2020-21 ఆర్థిక సంవత్సరానికి, కాంట్రాక్టర్ స్వీపర్ల వేతనాల పేరుతో, రూ.7,94,089 లను జమ చేశారు. ఇతను ఫోటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. వీడియో ప్రోగ్రామ్స్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చెరువు కాపలాదారులుగా, ఏ ఒక్క రోజు కూడా విధులు నిర్వహించిన దాఖలాలు లేవు.గ్రామ పంచాయతీలు కాంట్రాక్టు స్వీపర్గా పనిచేస్తున్న మద్దిన శ్రీనివాసరావు అకౌంట్లో, 2020-21 సంవత్సరానికి, ఒక బిల్లు సాధారణ నిధుల నుంచి మరో బిల్లు, 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 8,33,236 లను జమ చేశారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ X అమలు : ఎస్పీ సిద్ధార్థ కౌశల్

మచిలీపట్నం టౌన్, జూలై 17 : ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను జిల్లా అంతటా అమలు చేస్తామని ఎస్పీ సిద్ధార్థ కౌశిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆర్.పేట, ఇనకుదురు, చిలకలపూడి, దిశ పోలీస్ స్టేషన్లను, డిఎస్పీ కార్యాల యాన్ని ఆకస్మికంగా సంద ర్శించారు. నగరంలో బైక్‌పై ఎస్పీ పర్యటించారు. ఆర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామన్నారు. సచివాలయాల్లో మహిళా పోలీసులు ప్రజ లకు అందుబాటులో ఉంటారన్నారు. డీఎస్పీ మసూంబాషా, ఏఆర్ ఎస్పీ సత్యనారాయణ, ఆర్‌పేట సీఐ భీమరాజు, చిలకలపూడి సీఐ అంకబాబు, ఇనకు దురు సీఐ రాజేష్, దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రాజీవ్‌కుమార్ ఉన్నారు.


PAY BACK TO SOCIETY
SNEHA CLUB

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

SNEHA MACS

**గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.**

**SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS**

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

## సంపాదకీయం

**ఆదివారం 18, జులై 2021**

# అమెరికా ఆంక్షలే కారణం

అమెరికా ఆంక్షలతో పాటుగా కరోనా తోడవటంతో టూరిజం వలన వచ్చే ఆదాయం పూర్తిగా పడిపోయింది. అత్యంత అమానవీయ రీతిలో ఆహార పదార్థాలను, ప్రాణాధార మందులను కూడా దిగుమతి చేసుకోనివ్వటంలేదు. వ్యాక్సిన్ల తయారీకి అవసరమైన ముడిపదార్థాలను కూడా కొనుక్కోనివ్వటంలేదు. అయినా, కోవిడ్ సమయంలో 23 దేశాలకు డాక్టర్లను, నర్సులను పంపి ప్రపంచ ప్రజలకు అండగా నిలిచింది. తను విధించే ఆంక్షల ఫలితంగా క్యూబా ప్రజలు కష్టాలపాలై ప్రభుత్వంపై తిరగబడాలనేదే అమెరికా కోరిక. అంతేగాక క్యూబా ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే లక్ష్యంతో ఆంక్షలను అంతకంతకు పెంచుతూ వున్నారు. క్యూబన్ ప్రజలపై అనూహ్యమైన రీతిలో భారాలు విధించారు. కరోనా సమయంలో ఈ ఆంక్షలను మరింత కఠినంగా అమలుపరుస్తున్నారు. ట్రంప్ ప్రభుత్వం అదనంగా విధించిన 243 ఆంక్షలను జో బైడెన్ ప్రభుత్వం కొనసాగిస్తూనే వుంది. ఇతర దేశాల స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తానని ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాన్ని బైడెన్ మరిచాడు. కోవిడ్ కాలంలో తన నిర్లక్ష్యం వలన లక్షలాదిమంది ప్రజల మరణానికి కారణమైనందున బ్రెజిల్ అధ్యక్షుడు బోల్సనారో సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటున్నాడు. అమెజాన్ అడవులను కార్పొరేట్ అనుకూలంగా నాశనం చేసి ప్రజాగ్రహాన్ని చవిచూస్తున్నాడు. ఆయన కూడా క్యూబా వ్యతిరేక ప్రదర్శనకారులకు సంఘీభావం తెలిపి తన నైజాన్ని నిరూపించుకున్నాడు. క్యూబాలో ఆంక్షల వలన కష్టాలు పడుతున్న ప్రజలను రెచ్చగొట్టి సోషలిస్టు ప్రభుత్వాన్ని కూలదోయ పూనుకున్నారు. అదనంగా విధించిన ఆంక్షల ఫలితంగా ప్రధాన ఆదాయ వనరైన చక్కెర ఎగుమతులు దెబ్బతిన్నాయి. అమెరికా ఆంక్షలతో పాటుగా కరోనా తోడవటంతో టూరిజం వలన వచ్చే ఆదాయం పూర్తిగా పడిపోయింది. అత్యంత అమానవీయ రీతిలో ఆహార పదార్ధాలను, ప్రాణాధార మందులను కూడా దిగుమతి చేసుకోనివ్వటంలేదు. వ్యాక్సిన్ల తయారీకి అవసరమైన ముడిపదార్ధాలను కూడా కొనుక్కోనివ్వటంలేదు. అయినా, అమెరికా కంపెనీలు ఫైజర్, మోడర్నా వ్యాక్సిన్లకు దీటుగా, పోటీగా క్యూబా స్వంతంగా అయిదు రకాల వ్యాక్సిన్లను అభివృద్ధి చేసింది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా ప్రజలకు, కావాలంటే అమెరికాకు కూడా వ్యాక్సిన్లను ఇస్తామంది. కోవిడ్ సమయంలో 23 దేశాలకు డాక్టర్లను, నర్సులను పంపి ప్రపంచ ప్రజలకు అండగా నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత బలమైన దేశం తన శక్తినంతా ఉపయోగించి ఒక చిన్నదేశమైన క్యూబా ప్రభుత్వాన్ని కూలదోయాలని చూస్తున్నది. జూన్ 23న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలలో క్యూబా పై ఆంక్షలను ఎత్తివేయాలని 184 దేశాలు తీర్మానించాయి. 1992 సంవత్సరం నుండీ ఐక్యరాజ్య సమితిలో ఆంక్షలను ఎత్తివేయామని మెజారిటీ దేశాలు తీర్మానాలు చేస్తూనే వున్నాయి. అమెరికా ప్రభుత్వం లెక్కచేయటంలేదు. 2020 సంవత్సరంలో ఆర్థిక దిగ్బంధనం వలన 9.1 మిలియన్ డాలర్లను క్యూబా నష్టపోయిందని... కోవిడ్ వైరస్ లాగానే ఆంక్షలు, దిగ్బంధనం ఊపిరి పీల్చుకోకుండా చేసి హతమార్చుతాయని విదేశాంగ మంత్రి రోడ్రిగజ్ అన్నారు. క్యూబా కు 90 మైళ్ళ దూరంలో వున్న అమెరికా లోని ఫ్లోరిడా రాష్ట్రాన్ని కేంద్రంగా చేసుకుని అసమ్మతిని రెచ్చగొడుతున్నారు. ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టూ మరొక పక్క బూటకపు వార్తలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. అందుకు పావులుగా క్యూబా దేశం నుండి పారిపోయివచ్చిన వారిని వాడుకుంటున్నారు. వారి ద్వారా క్యూబా ప్రజలను, వారి బంధువులను, స్నేహితులను లోబరచుకునే ప్రయత్నం చేస్తున్నారు. అసమ్మతివాదులకు ధన సహాయం, సామాజిక మాధ్యమాలకు అవసరమయిన సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నారు. పాశ్చాత్య మీడియాతో కలిసి రకరకాల కథనాలను ప్రచారం చేస్తున్నారు. క్యూబా ప్రజల ప్రియతమ నాయకుడు కాస్ట్రో పై 634 సార్లు హత్యాప్రయత్నం చేశారు. సార్వభౌమత్వం కలిగిన ఒక దేశ అంతరంగిక వ్యవహారాలలో బయటి దేశాల జోక్యం లేదా విచ్ఛిన్నకర చర్యలను ప్రోత్సహించడం అంటే క్యూబాను అస్థిరపరచటమేనని, ఇది తమకు ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని రష్యా ప్రకటించింది. క్యూబాలో ఇతర దేశాల జోక్యం చేసుకునే విధానాలను తాము గట్టిగా వ్యతిరేకిస్తున్నామని మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెన్ మాన్యువల్ లోపెజ్ ఒబ్రడార్ హెచ్చరించారు. క్యూబా ప్రభుత్వానికి, ప్రజలకు లాటిన్ అమెరికా ప్రజలు, సంస్థలు, సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్న మరొక లాటిన్ అమెరికా దేశం వెనిజులా. క్యూబాలో అమెరికా జోక్యాన్ని సహించమని వెనిజులా నేత మదురో హెచ్చరించారు. ప్రపంచ మానవాళికి వ్యతిరేకంగా సాగే అత్యాచారాలకు, విద్వేష చర్యలకు, అధర్మ యుద్ధాలకు కారణమైన అమెరికాకు క్యూబాలో హక్కుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. క్యూబా ప్రజల పేదరికానికి కారణమైన అమెరికా ఆంక్షలను వెంటనే రద్దు చేయాలని, క్యూబా ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలను ఆపాలని ప్రపంచ ప్రజలందరం కోరదాం.



# నల్లజాతి సూరీడు నెల్సన్ మండేలా

**(నేడు నెల్సన్ మండేలా జయంతి సందర్భంగా)**

ఒక వైపు అమెరికా,ఆఫ్రికాలలో కరోనా విజృంభిస్తోంటే,మరోవైపునల్ల జాతీయులపై ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతున్నాయి.ఒక మనిషి ప్రతిభకు కులం, రంగు, మతం ప్రాతిపదిక కాబోవని చరిత్రలో ఎందరో నిరూపించారు. ఒకవైపు కులం కూడు పెట్టదు అంటూనే, మరోవైపు మన దేశంలో ఒక వ్యక్తి కులం గురించి ఆరా తీసేవాళ్లు ఎక్కువైపోయారు. కులం ఆధారంగా వివక్ష అనేది మన దేశంలో వేదన కాగా, జాతి ఆధారంగా వివక్ష అంతర్జాతీయ సమాజంలో (ముఖ్యంగా ఆఫ్రికా సమాజంలో) ఒక రోదనగా మిగులుతోంది. పారిశ్రామిక విప్లవం కొన్ని మంచి పరిణామాలతోపాటు మరికొన్ని దుష్ఫలితాలను కూడా తెచ్చింది. అందులో ఒకటి సామ్రాజ్యవాదం. అద్భుతమైన సహజవనరులు, అపారమైన ఖనిజ సంపద, మూలవాసులకు జన్మస్థానమైన ఆఫ్రికా ఖండాన్ని 'చీకటి ఖండం'గా కొన్ని యూరప్ దేశాలు చిత్రించి దశాబ్ధాలపాటు దోచుకున్నాయి. ఈ క్రమంలోనే ఆఫ్రికాలోని నల్లజాతీయులపై శ్వేత జాతీయుల ఆధిపత్యం ప్రారంభమైంది. మహాత్మా గాంధీ వంటి వారు కూడా అక్కడ అవమానాలు ఎదుర్కొన్నారు.గాంధీజీ స్ఫూర్తితో 'ఆఫ్రికా సూర్యుడి'గా పేరుపొందిన నెల్సన్ మండేలా జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమానికి నడుంబిగించాడు. తన లక్ష్యసాధనకు ప్రారంభంలో ఆయన సాయుధ మార్గాన్ని ఎంచుకున్నాడు. ఫలితంగా మండేలా 27 సంవత్సరాలపాటు రోబెన్, పోల్స్ మూర్ ద్వీప కల్పాలలో జైలు శిక్ష అనుభవించాడు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ స మానతకు మండేలా సంకేతంగా నిలిచాడు. 1918 జులై 18న జన్మించిన మండేలా 20వ శతాబ్ధపు అత్యంత ప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకడిగా పేరుపొందారు. 1990 ఫిబ్రవరి 11న జైలు నుండి విడుదలైన తర్వాత మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించటానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించటానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశాడు. మన దేశం నుండి కూడా ఆయనకు మద్దతు లభించింది. హింసా మార్గంలో ప్రారంభించిన ఉద్యమాన్ని గాంధేయ మార్గంలో ఆయన మలచుకున్న తీరు ఆయనకు 'దక్షిణాఫ్రికా గాంధీ'గా పేరు వచ్చింది.ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు చేపట్టిన మండేలా 1994లో దక్షిణాఫ్రికాకు నల్ల జాతికి చెందిన మొట్టమొదటి అధ్యక్షుడయ్యాడు. 1993లో ఫ్రెడరిక్ డిక్లార్క్‌తో కల్సి ఆయన నోబెల్ శాంతి బహుమతి అందుకున్నాడు. ఆయన జీవిత చరిత్రను 'లాంగ్ వాక్ టు ఫ్రీడమ్'గా 1994లో ప్రచురింపబడింది. 1990లో మన దేశం ఆయనకు 'భారతరత్న' ఇచ్చి గౌరవించింది. తన భార్య విన్నీ మండేలాతో కలిసి పలు ఉద్యమాల్లో పాల్గొన్నాడు. పదవీ విరమణ అనంతరం ఆయన ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేశాడు. 2013 డిసెంబర్ 5న తీవ్ర అనారోగ్యంతో మండేలా మరణించాడు. ఆయన జయంతిని ఐక్య రాజ్యసమితి 'మండేలా డే'గా ప్రకటించింది. అబ్రహం లింకన్, మార్టిన్‌లూథర్ కింగ్‌లతో సరిసమానంగా మండేలాని ఆధునిక ప్రపంచం గౌరవిస్తుంది. వర్ణ సమానత కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శం, అనుసరణీయం. అయితే నేటికీ అమెరికా వంటి అగ్ర దేశాలు నల్లజాతివారిపై ఏదో ఒక విధంగా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నాయి. మండేలా మాటల్లో చెప్పాలంటే 'నాకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంది. భారత్‌లో స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ అనుసరించిన శాంతి, అహింసా మార్గాలు నాకు ఆదర్శం. ఈ మార్గాల ద్వారానే నా జాతి ప్రజల హక్కుల కోసం పోరాడతాను' అన్నారు. ఆధిపత్య వర్గాల వారు, అల్ప సంఖ్యాక వర్గాల వారిని నిరంతరం ఇబ్బందులకు గురిచేస్తూనే ఉన్నారు. సంఘటిత ఉద్యమాల ద్వారానే వర్ణవివక్షని ఎదుర్కోగలం. అందుకు అహింసే ఏకైక మార్గం.

**– ఎమ్.రాంప్రదీప్ ,తిరువూరు**
**సెల్:9492712836**

# దళితులను ఎంత హింసిస్తే అంత గౌరవమా?




దళిత ఉద్యోగులు లక్షలమంది ఉన్నారు, పోలీసుశాఖలో వేలాదిమంది ఉన్నారు. మరియమ్మలాంటి సంఘటనల మీద వారంతా ఎందుకు స్పందించడం లేదు? దళిత పోలీసు అధికారులు కూడా దళితులను కాపాడలేకపోతున్నారు. కొత్త వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పంజాబు రైతులు పోరాడుతూంటే, దేశసరిహద్దుల్ని కాపాలాకాస్తున్న వాళ్ల బిడ్డలు ఆ రైతులకు మద్దతుగా నిలబడ్డారు. మరి దళిత ఐపిఎస్, ఐఏఎస్‌లు ఎందుకు మాట్లాడరు? దళిత ఉద్యోగులు కనీసం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపవచ్చుకదా?మరియమ్మ లాకప్ హత్య దళితులను తీవ్ర అభద్రతాభావానికి గురిచేసిన దారుణఘటన. ముఖ్యమంత్రి కెసిఆర్ హడావుడిగా అఖిలపక్షం ఏర్పాటు చేసి, మరియమ్మ కుటుంబానికి నష్టపరిహారం ప్రకటించడంతో, సమావేశంలో పాల్గొన్న నాయకులు సంతృప్తిచెందారు. నష్టపరిహారం సాధించడంతో సరిపోయినట్టేనా, అదే అంతిమవిజయమా? దళితుల ఆలోచనలో, సమాజం ఆలోచనలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ఏమైనా చేస్తున్నదా? పోలీసుల దృక్పథంలో మార్పుకోసం దళిత మేధావులతో పోలీసులకు శిక్షణ ఇప్పించడం వంటి ఏ ప్రయత్నాలూ జరగడం లేదు. ఉన్నతస్థాయి పోలీసు అధికారుల ఆలోచనలే దళిత వ్యతిరేకంగా ఉన్నప్పుడు, కిందిస్థాయి కానిస్టేబుల్స్ ఎలా ప్రవర్తిస్తారో ఊహించలేమా? దళితుల మీద మనువాదుల హింస, పోలీసు హింస పెరుగుతూనే ఉన్నది. దళిత సమాజాన్ని ఎవరు ఎక్కువ హింసిస్తారో వాళ్లు సమాజం దృష్టిలో హీరోలవుతున్నారు. దళితులకు న్యాయం కూడా వెంటనే దక్కదని చాలా సంఘటనలు చెప్తున్నాయి. కారంచేడు మారణకాండలో న్యాయం జరగడానికి ఇరవై మూడేళ్లు పట్టింది. చుండూరు ఘటనలో నిందితులకు కింది కోర్టులో శిక్షలు పడితే, హైకోర్టు నిర్దోషులుగా విడిచిపెట్టింది. తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు గానీ కేసు పరిస్థితి ఏమిటో తెలియనిస్థితి. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో రోహిత్ వేముల వ్యవస్థీకృత హత్య జరిగినప్పుడు ప్రపంచం అంతా ఆందోళన చెందింది కానీ ఆ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌కు కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పురస్కారం ఇచ్చింది. అయేషా మీరా హత్యలో సత్యంబాబును పోలీసులు అరెస్టు చేశారు. అయేషా తల్లిదండ్రులు అతడు నిర్దోషి అని చెబుతున్నా, పోలీసులు మాత్రం అతడిని ఎనిమిదేళ్లు జైలులో పెట్టారు. చివరికి కోర్టు సత్యంబాబును నిర్దోషిగా తేల్చింది.నిజామాబాదు జిల్లా అభంగపట్నంలో భరత్ రెడ్డి అనే వ్యక్తి దళితులను దారుణంగా హింసించి, అవమానిస్తే, దళిత సంఘాల పోరాటం తరువాత పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడు బెయిల్ మీద రిలీజ్ అయితే, వందలాది బైకులతో అతనికి స్వాగతం పలికారు. అతణ్ణి సర్పంచిగా గెలిపించారు. తోట త్రిమూర్తులు దళితులకు శిరోముండనం చేసి అవమానించారు. దళిత పక్షపాతినని చెప్పుకొనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తోట త్రిమూర్తులుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవిస్తున్నారు. అలాగే ప్రణయ్ హత్య జరిగినప్పుడు మారుతీరావును జైలుదాకా ఊరేగిస్తూ తీసుకెళ్లారు. ఎవరు దళితులను ఎంత హింసిస్తే, అంత గొప్ప గౌరవాన్ని వాళ్లు పొందుతున్నట్టు అనేక ఘటనలు నిరూపిస్తున్నాయి. అమెరికాలో నల్లజాతీయులపై జరిగిన అట్రాసిటీలపై అక్కడి ప్రభుత్వాలు వేగంగా విచారణ జరిపి నిందితులను శిక్షిస్తున్నాయి. ఇటీవలి జార్జ్ ఫ్లాయిడ్ మృతికేసులో న్యాయమూర్తి కాహిల్ విచారణ సందర్భంగా ఓ వ్యాఖ్యచేశారు. 'ఈ తీర్పు ఉద్వేగంతోనో, సానుభూతితోనో ఇచ్చింది కాదు. ఫ్లాయిడ్ కుటుంబంతో పాటు అలాంటి ఎన్నో కుటుంబాలు అనుభవించిన తీవ్ర వేదనను గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు' అని ప్రకటిస్తూ నిందితుడైన పోలీసు అధికారి డెరిక్‌చోవిన్‌కి 22.5 సంవత్సరాలు జైలు శిక్ష విధించారు.మరి ఇక్కడ మరియమ్మ లాంటి అనేక కుటుంబాలు అనుభవించిన వేదనను గుర్తిస్తూ న్యాయవ్యవస్థ నిందితులను శిక్షించగలుగుతుందా? నూటికి ఎనభై కేసులలో నిందితులు తప్పించుకోవడానికి నేర విచారణ వ్యవస్థ దోహద పడుతోందనే విమర్శలున్నాయి. ఒక్క సానుభూతి మాటనైనా ఈ పాలకులు, కోర్టులు అనగలవా? దళితుల మీద జరిగే హింసకు దళితులు మాత్రమే ఎదురు తిరగాలన్నట్టుగా ఇతరులు చోద్యం చూస్తూ నిలబడటం బాధాకరం. ఇక, దళిత ఉద్యోగులు లక్షల మంది ఉన్నారు, పోలీసు శాఖలో వేలాదిమంది దళితులు న్నారు. మరియమ్మలాంటి సంఘటనల మీద వారంతా ఎందుకు స్పందిం చడం లేదు? దళిత పోలీసు అధికారులు కూడా దళితులను కాపాడలేకపోతున్నారు. కొత్త వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పంజాబు రైతులు పోరాడుతూంటే, దేశసరిహద్దుల్ని కాపాలాకాస్తున్న వాళ్ల బిడ్డలు ఆ రైతులకు మద్దతుగా నిలబడ్డారు. మరి దళిత ఐపిఎస్, ఐఏఎస్‌లు ఎందుకు మాట్లాడరు? దళిత ఉద్యోగులు కనీసం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపవచ్చుకదా? దళితుల పట్ల హింసాత్మక వైఖరి సమాజంలోనే కాదు, చట్టాలని అమలు చేసే అధికార యంత్రాంగానికి కూడా ఉంది. దళితుల మానవ హక్కులకోసం బాబాసాహెబ్ అంబేడ్కర్ మహద్ చెరువు పోరాటం చేశాడు. ఆ మహనీయుని స్ఫూర్తితో దళిత్ లైవ్స్ మ్యాటర్ నినాదంతో దళితజాతిని ఐక్యం చేసే ప్రయత్నం జరుగుతున్నది. మరియమ్మ ఘటనతోనైనా దళిత సమాజం సంఘటితమై, సమష్టిగా పోరాడాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా దళితులను నడపడానికి నెల్సన్ మండేలా జయంతి సందర్భంగా రేపు ఖమ్మం పట్టణంలో మరియమ్మ న్యాయ సాధనాసభను నిర్వహిస్తున్నాం.

# సహకారంపై పెత్తనం!

కేంద్రప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన సహకార మంత్రిత్వశాఖ విమర్శలకు గురవుతోంది. మంత్రివర్గ విస్తరణకు కొద్దిగాముందు ఈ కొత్తశాఖ తెరమీదకు వచ్చి, ఆ తరువాత దానిని అమిత్ షా వంటి యోధానుయోధుడికి అప్పగించడంతో దీని ఆవిర్భావ లక్ష్యాలమీద విపక్షాల్లో చాలా అనుమానాలు పుట్టుకొచ్చాయి. కేంద్రపెద్దలు ఏం చేసినా అందులో రాజకీయమే ఉంటుందని గట్టిగా నమ్మే పెద్దమనుషులు సైతం ఈ శాఖ ఆధారంగా రాబోయే రోజుల్లో కేంద్రం ఎలా చెలరేగబోతున్నదో అంచనాలు కడుతున్నారు.పార్లమెంటు సమావేశాల్లో దీనిపై పెద్ద రచ్చ జరిగే అవకాశాలున్నాయి. రాజ్యాంగం ప్రకారం సహకారం పూర్తిగా రాష్ట్రాల పరిధిలో ఉండగా, కేంద్రంలో ఇలా ఓ ప్రత్యేకమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం వెనుక రాష్ట్రాలను రాజకీయంగా దెబ్బతీసే ఆలోచనలేవో ఉన్నాయని విపక్ష నేతల అనుమానం. కేంద్రపాలకులు ఒకవైపు రాష్ట్రాలతో సహకారం గురించీ, సమాఖ్య వ్యవస్థ ఔన్నత్యం గురించీ మాట్లాడుతూనే మరోవైపు రాష్ట్రాల హక్కులూ అధికారాలను హరించే ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్త చట్టాలతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నవారు సహకార రంగాన్ని ఉద్ధరిస్తారంటే ఎలా నమ్మడం అని పలువురి ప్రశ్న. మొన్నటి బడ్జెట్‌లో ఆర్థికమంత్రి దేశంలో సహకార రంగాన్ని సమూలంగా ఉద్ధరించడం గురించి ప్రస్తావించారనీ, ఇది అదేనని బీజేపీ నేతలు అంటున్నారు. కొత్తశాఖ అన్నది అప్పటికప్పుడు చేసిన రాజకీయ నిర్ణయం కాదని చెప్పడం ఉద్దేశం. సహకారంతోనే సర్వతోముఖాభివృద్ధీ, సమృద్ధీ సాధ్యమనీ, సహకారోద్యమానికి బలం చేకూర్చే దిశగా న్యాయ, విధాన, పరిపాలనాపరమైన కార్యాచరణను ఈ మంత్రిత్వశాఖ తయారుచేస్తుందని ప్రభుత్వం అంటోంది. కుదేలైన సహకార సంస్థలను పునరుద్ధరించడం, గ్రామీణ ప్రాంతాల్లో రైతులపై సాగుతున్న దోపిడీని అడ్డుకోవడం దీనిద్వారా సాధ్యమని చెబుతున్నారు. ఇక, కొత్తకూటముల ముచ్చట్లు పెడుతున్న శరద్ పవార్ పవర్ అంతా సహకార రంగంలోనే ఉన్నందున ఆయనను రాజకీయంగా కత్తిరించే లక్ష్యంతోనే ఈ శాఖ ఏర్పడిందన్న అనుమానాలూ ఉన్నాయి. మహారాష్ట్ర శాసనసభలోని అత్యధిక ఎమ్మెల్యేలకు సహకార సంఘాలతో బంధం ఉంది. అక్కడి చక్కెర పరిశ్రమ మీద పవార్ పట్టు తెలిసిందే. కేరళ, గుజరాత్, పశ్చిమబెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోని రాజకీయనాయకత్వం కూడా సహకారం పునాదిగా బలం సంతరించుకున్నమాట నిజం. ఈ రాష్ట్రాల్లోని సహకారం ఆయా పార్టీల అదుపులో ఉన్నది.

# డ్రామాల పార్టీ మాటలు నమ్మవద్దు-అంజిరెడ్డి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: వైస్సార్సీపీ విద్యార్థి విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి ఈ రోజు విజయవాడ లో ఏర్పాటు చేసన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టం రఘురాం (%uచీూఖీ%) విజయువాడ పార్లమెంట్ కమిటీ విడుదల చేయడం జరిగింది. బీసీల పక్షపాతి పార్టీ అనే చంద్రబాబు తమ సామజిక వర్గానికి చెందిన వారికి నాలుగురుకి నియోజక వర్గాల అధ్యక్షులు ఇవ్వడం జరిగింది మరియు మన పప్పు నాయుడు తన పార్టీ యువజన , విద్యార్థి విభాగం నాయకులతో మీటింగ్ పెట్టి నిరుద్యోగులతో మీటింగ్ పెట్టినట్టు మీడియా కటింగ్ ఇస్తూ యువత అధర్యపడద్దు, కలిసి పోరాడదాం , జగన్ మెడలు వంచి ఉద్యోగాలు సాధిద్దాం , త్వరలో అవసరం అయితే నిరుద్యోగ గర్జన పెడతాం అన్నారు .బాబు వస్తే జాబు వస్తుంది అని నిరుద్యోగులను మోసం చేసారు కాబట్టి మీ మెడలు విరగగొట్టి మాకు పట్టం కట్టారు. గడిచిన అయిదు సంవత్సరాలు నువ్వు మీ నాన్న గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారా.. ఆరోజు నిరుద్యోగుల మీద విద్యార్థి సంఘ నాయకుల మీద మీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది మరిచిపోయారా ఇప్పుడు నిరుద్యోగుల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు ,మీ మాయ మాటలు నిరుద్యోగులు నమ్ముతారు అని మేము భావించడం లేదు. విజ్ఞులయిన విద్యార్థి సంగం నాయకులారా వీరి మాయలో పడవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు . గత ప్రభుత్వం మన అందరి మీద పెట్టిన అక్రమ కేసులు ఇంకా కొట్టివేయలేదు. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేశ చెరిత్రలో ఎన్నడూ ఏ ప్రభుత్వం ఇవ్వనట్టి ఉద్యోగాలు సృష్టించి ఇచ్చిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం. ఇప్పుడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ కేవలం ఈ సంవత్సరం మాత్రమే, ఇది మీరు అర్ధం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు . డ్రామాల పార్టీ మాటలు నమ్మితే నయవంచన తప్ప ఇంకొకటి ఉ ండదని గత ప్రభుత్వం లో చూశారు .ఇప్పటికైనా విలువలతో కూడిన రాజకీయాలు చేయండి లేకపోతే అదే నిరుద్యోగులు మీకు మరలా బుద్ధి చెప్తారు అని వైస్సార్సీపీ విద్యార్థి విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షుడు దొడ్డా అన్నారు .ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు మద్దూరి శ్యాంసుందర్, ఈస్ట్ ఇంచార్జి కేసరి శివ ,వెస్ట్ ఇంచార్జి దాడి మురళీ , సిటీ సెక్రెటరీ సాయి, బోయి నరసింహా రెడ్డి పాల్గొన్నారు

## తన్నీరుకు శుభాకాంక్షలు తెలియ జేసిన రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని రాంబాబు



జగయ్యపేట17జులై(ప్రజాపాలన)జగయ్యపేట పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను కృషితో, మా జీ మున్సిపల్ చైర్మన్ తన్నీరు నాగే శ్వరావు పార్టీకి చేసిన సేవకు ప్రతిఫలంగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన్నీరు నాగేశ్వ రావుని కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ గా నియ మించినందుకు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియ జేసిన రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ మరియు రాష్ట్ర బీసీ నాయకులు చేని రాంబాబు.

## ఆరు నెలల జీతాలను ప్రభుత్వం ఎప్పుడు అంది స్తుందోనని ఎదురుచూస్తున్న యస్.పి.ఓ లు



జగ్గయ్యపేట18 జులై (ప్రజాపాలన) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఆదాయం చేకూరాలని ముఖ్య ఉద్దేశ్యంతో ఇసుక లాంటి అక్రమ రవాణా ఇతర రాష్ట్రాలకు తర లి వెళ్ళకుండా నివారించడానికి పోలీస్ శాఖకు అను సంధానంగా యస్.పి.ఒ లను ఏర్పాటు చేయడం జరి గింది,ఈ యస్.పి.ఓ లు రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో చెక్ పోస్టులు వద్ద నిఘా ఏర్పాటులతో,ఇతర రాష్ట్రా లకు అక్రమ రవాణా చేయడంపై ప్రభుత్వ నిబంధనల మేరకు ఉక్కుపాదం మ్మోపుతూ,పోలీసు కేసులను సై తం పెట్టడంతో చాలా వరకు అక్రమ రవాణాదారు ల కు చెక్ పెట్టారనే చెప్పుకోవచ్చు,మ్మొదట వీరి విధులు ఇసుక లాంటివి నివారించడానికి ప్రభుత్వం పెట్టగా త దుపరి క్రమేపి మద్యం,గుట్కా ఇతరత్రా అక్రమ రవా ణా ని నివారించడంతో పాటు,కరోనా మహమ్మారి స మయంలో ప్రభుత్వ నిభందనల మేరకు వాహనాల రవాణాని రాష్ట్రంలో పట్టిష్టంగా అనుమతించి కరోనా నివారణకి యస్.పి.ఒ లు ప్రాణాలకు తెగించి విధుల ను నిర్వహించారు,ప్రభుత్వం నుండి విధి నిర్వహణ లో రివార్డులు కూడా అందుకుంటున్నారు,అట్టి యస్ .పి.ఓ లకు ఈ కరోనా సమయంలో సుమారు ఆరు నె లల నుండి జీతాలు లేక వారి కుటుంబాలు రోడ్డు పా లై నాన అవస్థలతో విధులను నిర్వహిస్తున్నట్లుగా స మాచారం తెలుస్తుంది,కనీసం జగ్గయ్యపేట సర్కిల్ పరిధి సుమారు యనబై మంది యస్.పి.ఓ లు పనిచే స్తున్నట్లుగా వీరు సుమారు పది కిలోమీటర్ల నుండి ఇరవై కిలోమీటర్ల దూరంలో విధుల నిర్వహణ కోసం వెళ్ళుతున్న వాహనాలకు పెట్రోల్ కొనుగోలు చేయడా నికి సైతం అవస్థలు పడుతున్నారనే తెలుస్తుంది,పెం డింగ్ సుమారు ఆరు నెలల యస్.పి.ఒ జీతాలను రా ష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఎప్పుడు డబ్బులు అందు తాయ్నో అని ఆశగా వారు ఎదురు చూస్తున్నారు.

## పదవీరావటం నా పూర్వజన్మ సుకృతం:అరుణ్ కుమార్

నందిగామజులై17ప్రజాపాలన:ఫారెస్టు డవలప్ మెం టు కార్పొరేషన్ చైర్మన్ పదవీ రావటం నా పూర్వ జ న్మ సుకృతం అని ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డవలప్ మెంటు కార్పొరేషన్ చైర్మన్ .మొండితోక అరుణ్ కుమార్ అ న్నారు. పదవీ వచ్చిన సందర్భంగా శనివారం ఆయన నందిగామ లో విలేకరులతో మాట్లాడుతూ తాను అ డవులపై ప్రత్యేకంగా పిహెచ్ డి చేసి దేశవిదేశాల్లో ప్ర సంగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.తనకు ఎంతో ఇష్టమైన ఫారెస్ట్ డవలప్ మెంటు ఛైర్మన్ పదవీ కేటా యించటం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృ తజ్ఞతలు తెలిపారు. మా ఇంట్లో ఎంఎల్ఎ పదవీ ఉ న్నప్పటికీ నాకు పదవీ కేటాయించటం సిఎం జగన్ కు రుణపడి వుంటానని చెప్పారు. ప్రపంచంలో, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 56 శాతం ఎస్సీ, ఎస్టీ, బిసిలకు పదవులు కట్టబెట్టడం వైసిపి ప్రభుత్వం కే ద క్కిందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో కట్టబెట్టిన ప దవీ ఎలాంటి చెడ్డపేరు తీసుకురాకుండా మంచి పేరు తీసుకు వస్తానని చెప్పారు. ఫారెస్టు డవలప్ మెంటు కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్రంలో అడవులు అంత రిం చిపోకుండా కాపాడతానని తెలిపారు.

## సిపిఎస్ రద్దు హామీని నిలబెట్టుకోవాలి:యుటిఎఫ్



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్: -అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరణ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని యుటిఎఫ్ జిల్లా సిపిఎస్ కన్వీనర్ యస్.నరసింహులు అన్నారు.. శనివారం స్థానిక మండల కేంద్రంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి:పి.జిక్రియా ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో యుటిఎఫ్ మం డల కార్యదర్శి:అక్బర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు సిపిఎస్ రద్దుపై స్పందించకపోవడం దారు ణమన్నారు...రాష్ట్రంలో లక్షా ఎనభై వేల మంది సిపిఎస్ ఉద్యోగులు సిపిఎస్ రద్దు కోసం ఎదురు చూస్తున్నాము.ప్రభుత్వం ఇప్పటికైనా ఉన్నతాధికారులతో చర్చించి సిపిఎస్ రద్దు హామిని నిలబెట్టుకో వాలన్నారు..సిపిఎస్ ను రద్దు చేసి లక్షా ఎనభై వేల మంది ఉద్యోగులు వారి ఉద్యోగ పదవీ విరమణ అనంతరం వారికీ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు..కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి...లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉ పాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చంద్ర,శేఖర్,రామన్ పాల్గొన్నారు

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామజులై17ప్రజాపాలన:నామినేటెడ్ పదవుల ను ప్రకటించిన నేపథ్యంలో నందిగామ డైనమిక్ లీడర్ మొండితోక.అరుణ్ కుమార్ కిఆంధ్ర ప్రదేశ్ రా ష్ట్ర ఫారెన్స్ట డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవివరించింది.సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేసినట్లుగా తెలి స్తుంది.నందిగామ నియోజకవర్గంలో గత 8ఏళ్లుగా ప్రజలకు సేవచేసినందుకు ఈ పదవి వరించింది.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం దగ్గర సందడి వా తా వరణం నెలకొంది.పలువురు పెద్దలు కార్యకర్తలు నా యకులు వారికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా అరుణ్ మాట్లాడుతూ ఈ పదవి కట్టబెట్టి నా పై మరింత బాధ్యత ఉంచారన్నారు.చిత్తశుద్ధితో ఈ బాధ్యత నెరవేర్చి ప్రజలకు మేలుచేస్తానన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుల కువడ్డీలేనిరుణాలనుమంజూరుచేస్తాం:ఉదయభాను



జగ్గయ్యపేట జులై 17 ప్రజాపాలన:జగ్గయ్యపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు శని వారం జగ్గయ్యపేట పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సా మినేని ఉదయభానుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ కారణంగా గత రెండు సం వత్సరాలుగా ప్రోగ్రామ్స్ లేక ఆ ర్థికంగా అనేక ఇబ్బం దులు పడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వడ్డీలేని రుణాలను అం దజేసి అసోషియేషన్ సభ్యులకు సహకరించాలని కో రుతూ ప్రభుత్వ విప్ ఉదయభానుకి వినతిపత్రం అందజేశారు. దీనిపై భా ను స్పందిస్తూ జగ్గయ్యపేట ఫోటో అండ్ వీడియో గ్రా ఫర్స్ అసోసియేషన్ సభ్యుల కు అండగా ఉంటామ ని, బ్యాంక్ అధికారులతో మా ట్లాడి వారికి వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



చందోలు (పిట్టలవానిపాలెం) ప్రజాపాలన : కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమాలపల్లిలో చోటు చేసుకుంది. చందోలు ఎస్ఐ శివయ్య కథనం ప్రకారం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమాలపల్లికి చెందిన చల్లపల్లి స్వప్న అనే వివాహిత కుటుంబ కలహాలతో తన ఇంటి వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.మృతురాలికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు.కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివయ్య తెలియజేశారు.

## కాలువ ఆధునికీకరణ పనులు



ఏలూరు,జులై 17, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కొట్టారు అబ్బయ్య చౌదరి గారు ఏలూరు మండలం, శ్రీపర్రు కాజ్వే వద్ద తమ్మిలేరు కాలువను పరిశీలించి, ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో దెందులూరు నియోజక వర్గంలో సుమారు 82 కిలోమీటర్ల మేర రామిలేరు, వట్లూరు, గుండెరు, సీతంపేట, తమ్మిలేరు కాలువలను ఆధునికీరణ పనులను15 కోట్ల నిధులతో చేయడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీ అబ్బయ్య చౌదరి గారు చెప్పారు. దెందులూరు నియోజక వర్గంలో దశాబ్దాల అనంతరం, నేడు కాలువల్లో సమృద్ధిగా నీరు అందించి, రైతులకు నిజమైన అండగా నిలిచిన ప్రభుత్వం మాదే అని ప్రకటించిన ఎమ్మెల్యే గారు వారి వెంట ఎమ్మార్వో గారు ఆర్ ఐ గారు వివిధ గ్రామాల జెడ్పిటిసి గారు ఎంపీపీ గారు సర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ బ్యాంక్ చైర్మన్ ఏలూరు మండల వైసిపి అధ్యక్షులు వైసీపీ అభిమానులు నాయకులు మాదేపల్లి సచివాలయం సిబ్బంది అధికారులు ఏఎన్ఎం గారు కరోనా నిబంధనలు పాటిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వీధి లైటు స్తంభం ధ్వంసం

### బిల్డింగ్ ప్లాన్ కి అడ్డుగా ఉందని మున్సిపల్ కరెంటు స్తంభాన్ని పీకేశారు

### స్థానిక రాజకీయ నాయకుల అండతో బరితెగింపు





విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి , :బిల్డింగ్ ప్లాన్ కు అడ్డుగా ఉందని విధిలైటు కరెంట్ స్తంబాన్ని పీకి వేసిన సంఘటన జరిగింది.వివరాల్లోకి వెళితే విజయవాడ నడిబోడ్డున ఉన్న గాయిత్రి నగర్ లో ఫీడర్ రోడ్డుడోర్ నంబర్ 59బి 14బి1/1లో ఎసెంట్ ఫిట్ నెస్ ఎదురుగా ఉన్న వీధి లైటు స్తంభాన్ని కూల్చివేసిన సంఘటన జరిగింది.ఆ విధి లైటును బాక్స్ ను మూలన పడేసి ఆస్తంభాన్ని ముక్కలు గా చేశారని స్థానికులు చెబుతున్నారు.ఏ చిన్న తప్పు సామన్యుడు చేసిన తక్షణమే కేసులు పెట్టి అరెస్టు చేసే విద్యుత్ శాఖ వారు ఒక కరెంటు స్తంభాన్ని కుల్చి వేసి ముక్కలు చేసి రోడ్డు పక్కన పడవేసినా కిమ్మన కుండి ఉన్నారంటే ఎంతో పెద్ద ఏత్తున లాభియింగ్ నడుస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఆవీధి లైటు కూల్చివేతలో విద్యుత్ సిబ్బంది తెలిసే ఆనధికారికంగా కుల్చి వేయడం జరిగిందిని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తూన్నారు.ఏదిఏమైన ఆవిధిలైటును కూల్చి వేసి ప్రభుత్వ ఆస్తిని ద్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లాలో అన్ని సబ్ డివిజన్ లో పోలీస్ అధికారుల వివరాలు తెలుసుకున్న ఎస్పీ



ఒంగోలు జూలై 17 (ప్రజా పాలన) జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ ల పోలీస్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకొని వారికి పలు సూచనలు చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్. ని జిల్లా వ్యాప్తంగా ఉన్న, అన్ని సబ్ డివిజన్ ల పోలీసు అధికారులు మర్యాదపూర్వకం గా జిల్లా పోలీసు కార్యాలయం లో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ అధికారుల అందరి తో మాట్లాడుతూ సబ్ డివిజన్లో గల పరిస్థితులు, శాంతి భద్రతల కు విఘాతం కలిగించే అంశాలు, సర్కిల్ పరిధి లో నమోదు అయ్యే కేసుల వివరాలు, వారు పనిచేయుచున్న కాలపరిమితి, జిల్లాలోని ట్రాఫిక్ సమస్యల గురించి మరియు కేసులు ఎక్కువగా నమోదు అయ్యే ప్రాంతాల వివరాలు గురించి అధికారుల తో ఎస్పీ చర్చించారు. జిల్లా లో ముఖ్యమైన విషయాల పై పూర్తి స్థాయి లో అవగాహన కలిగి ఉండి, త్వరితగతిన సంబంధింత సమాచారం అధికారులకు తెలపాలని ఎస్పి సూచించారు. తదుపరి పోలీస్ స్టేషన్ వారీ గా సందర్శించినప్పుడు, పూర్తి వివరాలు తెలుసుకుంటామని అధికారులకు తెలిపారు. జిల్లా లో శాంతిభద్రతల ను పరిరక్షించటం లో ప్రతి పోలీస్ అధికారి కృషి చేయాలని, ప్రజలకు పోలీసు సేవలను అందించడం లో పారదర్శకత తో పనిచేస్తూ, ప్రతి ఒక్కరూ జవాబుదారీ తనం తో వారి వారి విధులను నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలో ని సిబ్బంది అందరూ క్రమశిక్షణ తో మెలుగుతూ, పోలీస్ శాఖ గౌరవం పెంపొందించేలా సరైన నడవడిక తో ఉత్తమ సేవలను అందించాలని ఎస్పీ తెలిపారు.

## సేంద్రియ ఎరువులు వాడాలి : ఏఓ వరలక్ష్మి



జగ్గయ్యపేట18జులై(ప్రజాపాలన) జగ్గయ్యపేట మం డలంలోని జయంతిపురం, ధర్మవరంపాడు తండా గ్రామాల్లో డాక్టర్ వై ఎస్ ఆర్ రైతు భరోసా రైతు చైత న్య యాత్రలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్ర మంలో ఏఓ వరలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఎరువు ల వాడకం తగ్గించాలని, సేంద్రియ ఎరువులు వాడా లని,విత్తనశుద్ధి, ఈ క్రాప్ బుకింగ్ తదితర అంశాల పై న అవగాహన కల్పించారు పశు సంవర్ధక శాఖ డాక్టర్ శ్రీనివాసరావు నాయక్ మాట్లాడుతూ పశువులకు వ ర్షాకాలం వచ్చే వ్యాధులపై అవగాహన, వాక్సినేషన్, బహువార్షిక పశుగ్రాసాల పెంపకం వంటి వాటిపై అవ గాహన కల్పించారు సబ్సిడీపై వచ్చే గడ్డి జొన్న విత్త నాలు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి వరలక్ష్మి, ఆ సంవర్ధ క శాఖ అధికారులు ఎడిఎ డాఎం శ్రీనివాస్ నాయక్, ప్ర స న్న గ్రామ సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు గ్రా మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పా ల్గొన్నారు.

# కళ్యాణిని ఆధర్శంగా తీసుకోని పేదలను ఆదుకోవాలి

**19వ డివిజన్ కార్పోరేటర్ రెహనా**

**ప్రభుత్వం ట్రాన్స్ జండర్స్ ను ఆదుకోవాలి:కళ్యాణి**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :ట్రన్స్ జండర్ కళ్యాణిని ఆధర్శంగాతీసుకోని కరోనా మహమ్మరితో బాధ పడుతున్న పేద ప్రజలను ఆదుకోవాలని 19వ డివిజన్ కార్పోరేటర్ రెహనా నౌహిద్ పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక లబ్బీపేట గ్రీన్ లాండ్ వెనుక ట్రాన్స్ జండర్ కళ్యాణి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 19వ డివిజన్ కార్పోరేటర్ రెహనా నౌహిద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొదట కేక్ కట్ చేసి కళ్యాణికి శుభాకాంక్షలు అందచేశారు. పేదవారికి,మున్సిపాలిటీ సిబ్బందికి నిత్యావసర వస్తువులు,కూరగాయలు కార్పోరేటర్ చేతుల మీద గా అందశారు.ఆనంతరం 19వ డివిజన్ కార్పోరేటర్ ముఖ్య అతిథి రేహనా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే గుణం అలవరుచు కోవాన్నారు.సోసైటి గురించి కళ్యాణి ఎప్పుడు ఆలోచిస్తుందని అన్నారు.కళ్యాణి పేదవారికి చేసే సేవలు ఆధర్శనీయమని అన్నారు.అనంతరం ట్రాన్స్ జండర్ పిన్నేల్లి కళ్యాణి మాట్లాడుతు ట్రన్ జండర్ల యెడల వివక్షత విడనాడాలని అన్నారు.ఏదో కోద్దిమంది మాత్రమే సంఘ పట్ల భాధ్యతరహితంగా ప్రవర్తిస్తారని అన్నారు. తాము భిక్షాటన చేసి మాకున్నంతలో సమాజంలో పేదవారిని ఆదుకుంటున్నామని అన్నారు.గత కోన్ని సంవత్సరాలుగా పేద వారికి,భర్త లేని వారికి,ముసలి వాళ్ళకు చీరలు,నిత్యవసర వస్తువులు,దుప్పట్లు పంచామని ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని భవిష్యత్తులో చేస్తామని తెలిపారు.తన మార్పుకు కారణమైన కరుణ స్వామికి,కృష్ణ కిషోర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పచ్చిగోళ్ళ ప్రసాద్,పాన దాసు,దూరు మణి బాబు,దూరు విజయ్,దూరు రత్నబాబు పాల్గొన్నారు.

## అమర్‌రాజా ఫ్యాక్టరీ యాజమాన్యంపై కేసు

**చెన్నై ఐఐటీ నిపుణులతో పాటు పీసీబీ అధికారులను**
**అడ్డుకున్న నిర్వాకం**
**రేణిగుంట పోలీసులకు ఫిర్యాదు**




తిరుపతి: జల, వాయు కాలుష్యాలను వెదజల్లుతూ కార్మికులు సహా చుట్టుపక్కల ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్న అమర్‌రాజా ఫ్యాక్టరీ యాజమాన్యంపై పోలీసు కేసు నమోదైంది. ఆ ఫ్యాక్టరీలో కాలుష్యం శాతం ఏ మేరకు ఉందో పరిశీలించేందుకు వచ్చిన చెన్నై ఐఐటీ నిపుణులతో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను అడ్డుకున్నందుకు గాను అమర్‌రాజా బ్యాటరీ ఇండస్ట్రీస్‌పై రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేశారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పరిధిలో ఉన్న అమర్‌రాజా ఫ్యాక్టరీల నుంచి వచ్చే కాలుష్యం శాతం, దాని ప్రభావాలపై ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పరిశీలన చేపట్టింది. ఈ క్రమంలో ఫ్యాక్టరీల ఎన్విరాన్‌మెంటల్ ఆడిటింగ్‌తో పాటు కాలుష్య శాతం ఏ మేరకు ఉందో అధ్యయనం చేయాలని చెన్నైకి చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)కి కాంట్రాక్ట్ అప్పగించింది. ఈ నెల 3వ తేదీన చెన్నై నుంచి వచ్చిన ఐఐటీ నిపుణుల బృందం సభ్యులు ఫ్యాక్టరీలోకి వెళ్లేందుకు యత్నించారు. అయితే, ఫ్యాక్టరీ సెక్యూరిటీ సిబ్బంది ఐఐటీ నిపుణులను లోనికి అనుమతించలేదు. అమర్‌రాజా ఫ్యాక్టరీస్ డీజీఎంగా పనిచేస్తున్న ఎన్.గోపీనాథరావుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ) తరఫున వచ్చామని చెప్పినా పట్టించుకోలేదు.చివరకు పీసీబీ ఈఈ నరేంద్రబాబు వచ్చినా లోనికి అనుమతించలేదు. దీంతో పీసీబీ ఈఈ నరేంద్రబాబు ఈ నెల 16వ తేదీన రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో సదరు ఫ్యాక్టరీల నిర్వాకంపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించినందుకు గానూ కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో కోరారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తిరుపతి అర్బన్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు శనివారం తెలిపారు.

## టీడీపీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి




కైకలూరు : తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జయ మంగళ వెంకటరమణ అన్నారు. ఆటపాక టీడీపీ కార్యాలయంలో పార్టీ మండవల్లి మండల కమిటీ సభ్యులను ప్రకటించారు. మండల పార్టీ కమిటీకి 20 మంది సభ్యు లను ఎంపిక చేశామన్నారు. వీరంతా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎన్నికల్లో మండవల్లి మండలం నుంచి టీడీపీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, పోలవరపు లక్ష్మీరాణి, పార్టీ కైకలూరు మండల నాయకులు పి.రాధాకృష్ణ, పైడిమర్రి జయ శ్యామల మాల్యాద్రి పాల్గొన్నారు.

మండవల్లి మండల టీడీపీ నూతన కార్యవర్గం

పార్టీ మండవల్లి మండల అధ్యక్షుడిగా నారగాని వీరవెంకటనాగేశ్వరరావు (కొండ), ఉపాధ్యక్షులుగా ముళ్ళపూడి సత్తిబాబు, మూల రామకృష్ణబాబు, ప్రధాన కార్యదర్శిగా పళ్ళెం ఏడుకొండలు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బొప్పన జగదీశ్వరరావు, ఘంటసాల ఏడుకొండలు, సెక్రటరీలుగా కలపంటి ప్రసన్న ఆంజనేయులు, ఎనికే రాంబాబు, ట్రెజరర్‌గా రుద్రరాజు శివకుమార్ రాజుతోపాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసినట్లు తెలిపారు. సభ్యులను శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

## కారంచేడు మృత వీరుల సంస్మరణ సభ



నందిగామజులై17ప్రజాపాలన:బహుజన సమాజ్ పార్టీ నందిగామ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యాన నం దిగామ లోని చందమామ పేటలో శనివారం 4గం.కు "కారంచేడు మృత వీరుల సంస్మరణ సభ "జరిగింది. ఈసభకు నియోజకవర్గ అధ్యక్షుడు ప్రత్తిపాటిసూర్యం అధ్యక్షత వహించారు. సభలో ముందుగా నాయ కు లు కారంచేడు మృతులకు నివాళి అర్పించారు.ము ఖ్య అతిథి గా బి .ఎస్. పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బచ్చలకూర పుష్పరాజుహాజరై మాట్లాడుతూదాదాపు గా 36 సంవత్సరాల క్రిందట ప్రకాశం జిల్లా కారంచేడు గ్రామంలో అగ్ర కుల భూస్వాములు ఆ గ్రామంలో మా దిగ పల్లె పై పాశవికంగా జరిపిన దాడిలో దాదాపు ఆ రుగురు దళితులు చనిపోవడం,అనేక మంది గాయ పడ్డారు.అనేక సంవత్సరాలు పోరాడినా కారంచేడు బాధితులకు సరైన న్యాయం జరగలేదని, ఆ తరువా త కూడా అనేక చోట్ల దళితుల పై దాడులు జరిగాయ ని వాటి విషయంలో కూడాదళితులకుసరైనన్యాయం జరగలేదని అన్నారు.అగ్రకులాలు వారు దళితులపై దాడులు చేయడానికి కారణం వారు పాలకులు గా వుండటం,దళితులు దాడులకు గురికావడానికి కా ర ణం దళితులు పాలితులుగా వుండటం.అయితే, మా న్య శ్రీ కాన్షీరాం చెప్పినట్లు దళితులు తమ అనైక్యత ను వదిలేసి, తమ ఓట్లు తాము వేసుకుని అధికారం సాధించినప్పుడే దళితుల పై దాడులు నివారించ బ డతాయని, వారి ఎదుర్కొనే ఇతర సమస్యలు కూడా పరిష్కరించ బడతాయని ఆయన తెలిపారు.సభలో బి.ఎస్.పి జిల్లా నాయకులు బంకా మహేష్, దాసరి కృష్ణ, నియోజకవర్గ నాయకులు ప్రత్తిపాటి సూర్యం, కోట నాగేశ్వరావు, మార్కపుడి చంద్రరావు, మేకల దు ష్యంత్,మార్కపుడి సురేష్, కన్నెకంటి కామేష్,నేల పా టి శ్రీను, గారపాటి నాగరాజు, పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ మేనేజర్ సోమశేఖర్ సేవలు అభినందనీయం - టి.డి.పి. గ్రామపార్టీ నాయకులు చిన్నా



**ఘంటశాల, ప్రజాపాలన:** మండల పరిదిలోని శ్రీకాకుళం యూనియన్ బ్యాంక్ మేనేజర్ సోమశేఖర్ సేవలు అభినందనీయమనీ శ్రీకాకుళం టి.డి.పి. గ్రామపార్టీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) అన్నారు. మేనేజర్ సోమశేఖర్ బదిలీపై వరంగల్‌కు వెళ్ళటంతో గ్రామసర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, టి.డి.పి. గ్రామపార్టీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ బ్యాంక్‌కు వచ్చిన ఖాతాదారులకు బ్యాంక్ సేవలందించటంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. అలాగే బ్యాంకు అభివృద్ధి పథంలో నడవటానికి మేనేజర్ సోమశేఖర్ చేసి కృషి ఎనలేనిదన్నారు. అలాగే కొత్తగా వచ్చిన మేనేజర్ విక్రమ్‌రాజు, అసిస్టెంట్ మేనేజర్ శివప్రసాద్‌కు ఘనస్వాగతం పలికి పుష్పగిచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరావు, కొండవీటి నాని, కొండవీటి రవి, పువ్వాడ రవి, చింతల శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు మాస్కులు,శానిటైజర్లు



**ఘంటశాల, ప్రజాపాలన:** నిరంతరం ప్రజల మధ్యన సేవలందిస్తున్న ఫ్రంట్‌లైన్ వారియర్స్ అయిన రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది, పాత్రికేయులకు తహశీల్దార్ టి.చంద్రశేఖర్‌నాయుడు చొరవతో విజయవాడ రోటరీక్లబ్ డైరెక్టర్, విశ్రాంత ఎయిర్‌పోర్స్ అధికారి మూల్పూరి రామ్‌గోపాలరావు మాస్కులు, శానిటైజర్‌లు స్థానిక తహశీల్దార్ టి. చంద్రశేఖర్ నాయుడు, యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు మాస్కులు,శానిటైజర్‌లు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ.ఈ. రాంకుమార్, గృహనిర్మాణ ఏ.ఈ. భాస్కరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.సుధాకర్, ఈ.ఓ.పి.ఆర్డీ జి. కిషోర్, ఏ.యస్.ఐ. దుర్గారావు, కానిస్టేబుల్ శేషగిరిరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వాడరేవు గ్రామంలో, రైతు భరోసా చైతన్య యాత్ర



చీరాల(ఒంగోలు) : చీరాల మండలం వాడరేవు గ్రామంలో, రైతు భరోసా చైతన్య యాత్ర జరిగినది. ఈ కార్యక్రమానికి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సుమతి, మండల రైతు భరోసా అడ్వైజరీ కమిటీ చైర్మన్ కావూరి.రమణరెడ్డి, మండల మత్స్యశాఖ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు. కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, పడవలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, మరియు వాటికి రంగులు వేసే విధానం గురించి తెలిపినారు. మత్స్యకారుల ఆర్థిక భరోసా రానీ వారు, తిరిగి ఆన్ లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని తెలియజేసినారు. నూతన విధానంలో పంటలు పండించాలని, రైతులకు తెలియజేసినారు. రైతులు చైతన్య యాత్రలో సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సం, బోరాన్ వంటి వాటిని, సబ్సిడీ మీద అందిస్తామని తెలియజేసినారు. రైతులు మరియు మత్స్యకారులు తెలిపిన అనేక సమస్యలను, స్థానిక శాసన సభ్యులు అయిన కరణం బలరామకృష్ణమూర్తి కి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ యువ నాయకుడు కరణం వెంకటేష్ బాబు, దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరిస్తానని, రమణ రెడ్డి రైతులకు మరియు అధికారులకు భరోసా ఇచ్చారు.



## జగ్గయ్యపేట మున్సిపాలిటీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన శ్రీ శివానంద సద్గురు సేవా సమితి

జగ్గయ్యపేట18జులై(ప్రజాపాలన)బలుసుపాడు శ్రీ గురుదామ్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ గెంటేల వెంకట రమణ గురుదేవుల జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ శివానంద టిఫిన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో సీఐ చంద్రశేఖర్ ఎస్ ఐ లు చిన్నబాబు రామారావు ద్వారా మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు మిఠాయిలు అందజేశారు.

## విజయవాడ పార్లమెంట్ జిల్లా ఓబిసి మోర్చాకా ర్య వర్గ సభ్యునిగా గణపవరపు అప్పారావు నియామకం

పెనుగంచిప్రోలు జూలై 17(ప్రజాపాలన) విజయవాడ అ పార్లమెంట్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్య నిగా పెనుగంచి ప్రోలు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు గణపవరపుఅప్పారావు నియమితులయ్యారు.ఈ సందర్భంగా మోర్చా కార్యవర్గ సభ్యుని గా నియమితులైన గణపవరపు అప్పారావు కు జగ్గ య్యపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ తర వున శుభాకాంక్షలు తెలియజేశారు.పెనుగంచిప్రోలు గ్రామం లో గత 20 సంవత్సరాలుగా ఎలక్ట్రీషియన్ గా అందరికీ సుపరిచితులు, మానవతా దృక్పథంతో ముందుకు వెళ్తున్న అప్పారావు న పెనుగంచిప్రోలు మండల బిజెపి అధ్యక్షురాలు కల్లూరు శ్రీ వాణి, గో పా లరావు ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య యత్నం.. కాపాడిన పోలీసులు



నందిగామజులై17ప్రజాపాలన:స్థానిక వల్లకి లాడ్జి న మీపంలో నివాసముంటున్న వేల్పుల నరేష్ భార్యకు ఫోన్ చేసి మందు తాగి చనిపోతున్నట్లు చెప్పడంతో పోలీసులకు పిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు కు టుంబ సభ్యుల పిర్యాదు మేరకు సిఐ కనకారావు ఆ దేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులుమొబైల్ లొకేషన్ అధారంగా వేల్పుల నరేష్ ను అతి తక్కువ సమయంలో గుర్తించిన పోలీసులుసంఘ1టన స్థలా నికి చేరుకునే సమయానికి వేల్పుల నరేష్ అనే వ్యక్తి పురుగు మందు తాగినట్లుగా గుర్తింపుహుటాహుటిన పురుగు మందు తాగిన వ్యక్తిని నందిగామ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించిన నందిగామ పోలీసులుపో లీసులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరు కొని పురుగు మందు తాగిన వ్యక్తిని హాస్పిటల్ కి తీ సుకురావడంతో తప్పిన ప్రమాదం.

## ప్రజలలో ఉత్తమ సాహిత్య పట్టణాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించాలి



ఏలూరు. జులై 17, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు భాష సాహిత్యాలను ప్రోత్సహించడం, పరిశోధన కార్యక్రమాలను అభివృద్ధి పరచడం, సాధారణ ప్రజలలో ఉత్తమ సాహిత్య పట్టణాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తెలిపారు.. ?? రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ని అమలు చేసి, మహిళల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి

## దాతల సహాయ సహకారాలు అభినందనీయం - పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్



చీరాల(ఒంగోలు) : కరోనా వంటి విపత్కర పరిస్థితులలో దాతలు ముందుకు వచ్చి, గ్రామానికి సహాయ సహకారాలు, అందజేయటం అభినందనీయమని పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్ అన్నారు. చీరాల మండలం కావూరివారిపాలెం సంతోష్ నగరలోని, సుమారు 110 కుటుంబాలకు, గ్రామ వికాస్ పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, మొదటిదశ కరోనా సమయంలో, మండల పరిధిలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించామన్నారు. అలాగే కరోనా రెండవ దశ విజృంభిస్తున్న ఇలాంటి విపత్కర పరిస్థితులలో, మళ్ళీ సేవా కార్యక్రమాలు ప్రారంభించి, ఆగస్టు నెలవరకు కొనసాగిస్తామన్నారు. ప్రజలందరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటిస్తూ, అధికారులకు సహకరించాలన్నారు.కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు పర్చూరి గీతారాధ, యం.చంచయ్య, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాటలంటే మాటలా! బీ కేర్‌ఫుల్ బ్రదరూ!

నోరుజారితే వెనక్కి తీసుకోలేం సరికదా నగుబాటుతో ఎక్కడికో అథఃపాతాళానికీ జారిపోతాం. మరీ ముఖ్యంగా ప్రజాక్షేత్రంలో పనిచేసేవారు పెదవి విప్పేముందే రాగల పేచీలనూ 360 డిగ్రీల్లో మదింపు చేసుకోగలగాలి. లేదంటే ఎదుటివారిపై సంధించిన మాటల శరం తిరిగి మన గుండెల్లోనే గుచ్చుకుంటుంది. ఏళ్ల తరబడి పడిన కష్టం, సాధించిన పలుకుబడి, పవరూ ఒక్క మాటతో మట్టిపాలవుతాయి. కేరళలో ఈ మధ్యనే పుల్లవిరుపుగా మాట్లాడి పదవిని పోగొట్టుకున్నారు ఆ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఎంసి జోసెఫిన్. తన భర్త, అత్త వేధిస్తున్నారంటూ ఒక మహిళ జోసెఫిన్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశావా? అని జోసెఫిన్ అడిగారు. లేదని చెప్పిందా బాధిత మహిళ. ఈ సమాధానంతో కోపం నషాళానికి అంటిన జోసెఫిన్ చిరాగ్గా 'మరయితే అనుభవించు' అని వ్యాఖ్యానించారు. ఇంకేముంది! ఈ మాట తేనెతుట్టెను కదిపినట్లయింది. జోసెఫిన్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో ఊరేగింది. ఓ బాధిత మహిళ పట్ల మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఇలా కటువుగా మాట్లాడి ఉండకూడదని, ఆ పదవిలో కొనసాగటానికే ఆవిడ అర్హురాలు కాదని నిరసనలు పెల్లుబికాయి. మహిళలు ఏదైనా సమస్య ఎదుర్కొంటే ధైర్యంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలే తప్పించి మిన్నకుండిపోకూడదన్న అభిప్రాయంతోటే ఒక తల్లిలా మందలించానని జోసెఫిన్ వివరణ ఇచ్చుకున్నారు. తాను ఆ మాట అని ఉండవలసింది కాదని సంజాయిషీ చెప్పుకున్నారు. అయినా ఆ ఒక్క మాటే బెడిసి కొట్టింది. అన్నివర్గాల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు జోరందుకోవడంతో పదవికి జోసెఫిన్ రాజీనామా చేయక తప్పలేదు. బాహాటంగానే కాదు, ప్రైవేటు సంభాషణల్లోనూ మాట మీరితే పదవికి చేటు తప్పదని ఆంధ్రప్రదేశ్‌లో రుజువైంది. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా ద్వారా వైసిపికి బాకాలూది ఆ తర్వాత తిరుపతి వెంకన్న సాక్షిగా పదవిలోకి వచ్చిన నటుడొకరు ఓ మహిళా ఉద్యోగినితో జరిపారన్న శ్రుతిమించిన ఫోను సంభాషణ




వైరల్ అయి పదవిని పోగొట్టుకున్నారు. ఇప్పుడు గోడలకూ కెమెరాలున్నాయి. అవి దృశ్యాలను బాహాటంగా బొమ్మ కట్టిస్తాయి. సెల్‌ఫోన్లకూ చాటంత చెవులున్నాయి. ప్రతి మాటనూ పూసగుచ్చినట్లు రికార్డు చేసి కోడై కూస్తాయి. అవతలివాడు మనవాడేననుకుని, ఫోనులో మాటల కంచె దాటితే, అయినవాడనుకున్నవాడే ప్రత్యర్థి విసిరిన బాణమై ప్రాణాలు తీస్తాడు. ఇది రాజకీయ నాయకులకు మాత్రమే వర్తించే పాఠం కాదు. ఉద్యోగులూ ఉపాధ్యాయులూ– ఇలా వారు వీరనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ అనుక్షణం 'సెల్‌ఫోన్ పడగ నీడన' ఉన్నామన్న స్పృహతో అప్రమత్తంగా లేకుంటే అభాసుపాలవడం మాత్రం గ్యారంటీ. ఒక సినిమా కార్యక్రమం లైవ్‌లో మహిళలపై తన అమూల్యాభిప్రాయాన్ని నిస్సిగ్గుగా చాటుకున్న సీనియర్ నటుడొకరు ఆ తర్వాత మహిళా సంఘాల నుంచి ముఖం వాచేలా తిట్లు తినాల్సి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కొందరు రాజకీయ నాయకులు ప్రభుభక్తి ప్రదర్శనలో పోటీపడుతూ తిట్ల దండకాల్లో సరికొత్త రికార్డులు తిరగరాస్తున్నారు. తమ పదవికి, హోదాకు తగదన్న విషయాన్ని సైతం మరిచి తిట్ల పురాణాల్లో మునిగి తేలుతున్నారు. తమలపాకుతో నువ్వొకటంటే, తలుపు చెక్కతో నే రెండంటా అనే సామెతకు పూర్తి న్యాయం చేస్తున్నారు. "నువ్వు దొంగవి, కాదు నువ్వే గజదొంగవిబీ నువ్వు సన్నాసివి, కాదు నువ్వే చవటవి, దద్దమ్మవిబీ నువ్వు బట్టేబాజ్‌గాడివి, నువ్వు ద్రోహివి, పంచలూడదీసి కొడతాం..." ఇలా సాగే మాటల యుద్ధం మధ్య రిపోర్ట్ చేయడానికి రవ్వంత విషయమేదైనా ఉందా? అని కవరేజికి వచ్చిన మీడియా వాళ్లు భూతద్దాలు పెట్టుకుని మరీ శోధించాల్సి వస్తోంది. సంస్కారం, సభ్యతలు మరిచి కొందరు ప్రబుద్ధులు ఈరకంగా ప్రజాసేవలో పునీతులవుతున్నారు. వీరిని ప్రజలు వెయ్యికళ్లతో కనిపెడుతూ ఏవగించుకుంటున్నారన్న సత్యం మాత్రం వారికి బోధపడక పోవడవే విచారం కలిగిస్తుంది. ఇప్పుడున్న సామాజిక వాతావరణంలో ఆయా వర్గాల మనోభావాలకు, సున్నితత్వాలను, కాలానుగుణంగా వస్తున్న ఆలోచనా ధోరణులను అవగాహన చేసుకోకుండా మాట్లాడి కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు మరికొందరు. 'మేమేమీ గాజులు తొడుక్కొని కూచోలేదు, చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లు, గుడ్డి కంటే మెల్ల మేలు, భట్రాజు పొగడ్తలు వంటి పాతకాలపు పలుకుబళ్లు, సామెతలు సంబంధిత వర్గాల వారికి మనస్తాపం కలిగిస్తున్నాయి. నిరసనలకూ దారితీస్తున్నాయి. 'ఉప్పర, పింజారి, ముష్టి' వంటి పదాలు ఆయా సామాజిక వర్గాలతో ముడిపడినవి. కానీ ఈ స్పృహ లేకుండా కొందరు సినిమా రచయితలు ఈ పదాలనుపయోగించి, పదునుగా సంభాషణలు రాశామనుకున్నా చివరకు సెన్సార్‌లో వాటిని తొలగించాల్సి వస్తోంది. 'తలకడిగితే మొలకడగరు, మొలకడిగితే తలకడగరు. అంతటి అమాయకులు ఆ గొల్లవారు' అంటూ ఒక ప్రవచనకర్త చేసిన వ్యాఖ్య ఒక వర్గంలో పెద్ద దుమారాన్ని రేపింది. తాను ఇకనుంచి ప్రవచనాలే చెప్పబోను అనేంతవరకు ఇది వెళ్లింది. ఈ మాటలకు అసలు అర్థం కొందరు అనుకుంటున్నట్లు ఆవు తల, పొదుగులు శుభ్రం చేయడానికి సంబంధించినది కాదని, తలకు చుట్టుకునే వస్త్రం అడిగేవారు, అంగవస్త్రం కూడా కావాలని అడగలేని అమాయకులని వివరణ ఇచ్చుకోవలసి వచ్చింది. దివ్యాంగులు పదం ప్రాచుర్యంలోకి వచ్చాక, మెంటల్లీ రిటార్డెడ్, ఫిజికల్లీ ఛాలెంజ్‌డ్, డిఫరెంట్లీ ఏబుల్డ్ పదాలకు కాలం చెల్లింది. మీ అంతరంగాన్ని, సంస్కారాన్ని, సమకాల స్పృహను పట్టి చూపేవి మీ మాటలే. మీరు సున్నితులా కాదా అని తేల్చి చెప్పేవీ ఆ మాటలే. నిజానికి మాటలంటే మాటలు కాదు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, రచయితలు సహా అందరూ ఈ వాస్తవాన్ని గుర్తించి మాటల్లో, రాతల్లో నిగ్రహం పాటించడం మంచిది.

# కష్టాల సుడిలో ఆర్టీసీ!

**విలీనంతో అన్నీ కలిసి వస్తాయనుకున్న సిబ్బంది**
**తమకు, సంస్థకు రెండు విధాలా నష్టంతో గగ్గోలు**
**నానాటికీ పెరిగిపోతున్నడీజిల్ ధరలతో భారం**
**కలెక్షన్‌లు తగ్గకూడదంటూ కండక్టర్లపై ఒత్తిళ్లు**
**కేఎంపీఎల్ పెంచాలంటూ డ్రైవర్లకు వేధింపులు**
**పొదుపు పేరుతో గ్యారేజీల్లో సిబ్బంది తగ్గింపు**




అమరావతి: ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీ కష్టాల సుడిగుండంలో చిక్కుకుంది. నానాటికీ పెరుగుతున్న డీజిల్ ధరలతో ఏటా రూ.వందల కోట్ల నష్టాన్ని చవిచూస్తోంది. దీనికితోడు పాత బస్సుల నిర్వహణ భారంగా మారడం, పన్నుల బాదుడు సంస్థను మరింత కుంగదీస్తున్నాయి. డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది అందరూ రకరకాల ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారు. వీటిన్నింటికి మించి ఆర్టీసీలో రాజకీయ జోక్యం మితిమీరిందని అధికారులు వాపోతున్నారు. ఆసియాలోనే అతిపెద్ద రవాణా సంస్థగా పేరొందిన ఏపీఎసఆర్టీసీ కష్టాల్లో కూరుకుపోతోంది. రాష్ట్రంలోని కోట్లాది మంది సామాన్య, మధ్య తరగతి ప్రజలకు రోజూ 11 వేల బస్సులతో ఆర్టీసీ ప్రయాణ అవసరాలు తీరుస్తోంది. 13 జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలకు సైతం బస్సులు నడుపుతోన్న ఈ సంస్థకు నిర్వహణ భారం, ప్రభుత్వ పన్నులు, డీజిల్ ధరల పెరుగుదల ప్రధాన కష్టాలుగా మారాయి. ఆపరేషన్స్ విభాగం ఎంత జాగ్రత్తగా బస్సులు నడిపినా, ఇంజనీరింగ్ విభాగం పొదుపు చేసినా ఏటా ఆరేడు వందల కోట్ల రూపాయల నష్టాలను చవిచూస్తూనే ఉంది. గత ఏడాది జూలైలో రూ.80లోపు ఉన్న డీజిల్ ధరలు ఇప్పుడు రూ.వంద దాటేశాయి. రోజుకు 45లక్షల కిలోమీటర్లు ప్రయాణించే బస్సుల కోసం ఆర్టీసీ ఏటా దాదాపు 30కోట్ల లీటర్ల వరకూ డీజిల్ కొనుగోలు చేస్తుంది. లీటరుపై ఏడాదిలోనే రూ.22వరకూ పెరగడంతో సంస్థపై రూ.600కోట్లకు పైగా భారం పడుతోంది. వీటికి తోడు స్పేర్ పార్ట్‌ల ఖరీదు కూడా ఏటా పెరుగుతుండటం, కొవిడ్ ప్రభావంతో ఆక్యుపెన్సీ బాగా తగ్గిపోవడం ఆర్టీసీని కుంగదీస్తున్నాయి. వాటినుంచి గట్టెక్కేందుకు యాజమాన్యం తీసుకొంటున్న చర్యలు సిబ్బందికి చుక్కలు చూపిస్తున్నాయి.

**కలెక్షన్ తీసుకు రావాల్సిందే**

ఒక బస్సు కి.మీ. దూరం ప్రయాణిస్తే అయ్యే ఖర్చు సరాసరి రూ.45 ఉంటుంది. డీజిల్ ధరలు, బస్సు నిర్వహణ, సిబ్బంది జీతాలు లెక్కించిన యాజమాన్యం ప్రతి సర్వీసుకు నిర్దిష్ట కలెక్షన్‌ను నిర్ణయిస్తుంది. మంగళవారం, శుక్రవారం మినహా ఇతర రోజుల్లో కలెక్షన్ తగ్గడానికి వీల్లేదని అధికారులు ఆదేశిస్తుంటారు. కలెక్షన్ తగ్గితే ట్రాన్స్‌ఫర్ చేస్తామని, డ్యూటీలు రెగ్యులర్‌గా ఇవ్వబోమని కండక్టర్లపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు.

**డ్రైవర్లదీ అదే పరిస్థితి**

బస్సు ఏ సమయానికి బయటికి తీశారు... ఏ టైముకు గమ్యం చేరారన్నది అనవసరం. డీజిల్ ఎంత పొదుపు చేశారన్నదే ముఖ్యం అంటూ అధికారులు వేధిస్తున్నారు. కేఎంపీఎల్ రాకపోతే ఎంత సురక్షితంగా బస్సు నడిపినా ఉపయోగం లేదంటున్నారు.

**మెకానిక్‌ల పరిస్థితి**

గ్యారేజీల్లో బస్సుల నిర్వహణ చూసే మెకానిక్‌ల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. బస్సుల్లో 50శాతానికి పైగా గడువు తీరినవే. ఎప్పుడూ ఏదో ఒక మరమ్మతు వస్తూనే ఉంటుంది. వాటికి స్పేర్ పార్ట్‌లు అడిగితే ఇంత ఇండెంట్ ఎందుకంటూ అధికారులు కోత విధిస్తారు. దారిలో ఎక్కడైనా బస్సు ఆగిపోతే పనిష్మెంట్ తప్పదు. పొదుపు పేరుతో గ్యారేజీల్లో సిబ్బందిని సైతం యాజమాన్యం తగ్గించింది. ఆర్టీసీలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజకీయ జోక్యం ఎక్కువైందని సిబ్బంది, అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కార్మిక చట్టాలు వర్తించకపోవడంతో ఎవరికి చెప్పాలో అర్థం కావట్లేదంటున్నారు.

**అంతా ప్రభుత్వం చేతుల్లోనే**

సిబ్బందిని విలీనం చేసుకున్న ప్రభుత్వం సంస్థను గాడిలో పెడితేనే మనుగడ ఉంటుందని అధికారులు, సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. ఆర్టీసీ ఆక్యుపెన్సీపై దెబ్బకొడుతున్న అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, పెరుగుతున్న డీజిల్ ధరలకు అనుగుణంగా టికెట్ ధరలు పెంపునకు అనుమతి ఇవ్వడం, పల్లెవెలుగుల్లాంటి నష్ట సర్వీసులపై ఎంవీ టాక్స్ రద్దు చేయడం లాంటి చర్యలు తీసుకుంటే ఆర్టీసీ మనుగడ సాగిస్తుందని, లేదంటే కష్టమేనని అంటున్నారు. ప్రభుత్వ రంగ సంస్థ దెబ్బతింటే 52వేల కుటుంబాలపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనితోపాటు కోట్లాది మంది సామాన్య ప్రయాణికులపై ప్రైవేటు రవాణా భారం పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రజాకాంక్షల వర్షం కురుస్తుందా?

ప్రజలెన్నుకున్న ప్రతినిధులు పార్లమెంట్ సాక్షిగా తమ గళం విప్పి, స్వరం వినిపించే అవకాశం మరోసారి వచ్చింది. సోమవారం నుంచి మొదలయ్యే 17వ లోక్‌సభ వర్షాకాల సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఈ 19 నుంచి ఆగస్టు 13 దాకా జరగనున్న ఈ సమావేశాలలో కొత్త బిల్లులను ప్రవేశపెట్టడానికి సర్కారు సిద్ధమవుతుంటే, ప్రజా సమస్యలపై నిలదీయడానికి ప్రతిపక్షం ఆయుధాలకు పదును పెట్టుకుంటోంది. కరోనా సెకండ్‌వేవ్‌ను ఎదుర్కోవడంలో, వ్యాక్సిన్ల విధానంలో పలు విమర్శలెదుర్కొన్న ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రతిపక్షాలు తయారవుతున్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, సరుకుల ధరలు, సెంచరీ మార్కు దాటేసిన పెట్రోల్ ధరలు, కోవిడ్‌ను సమర్థంగా ఎదుర్కోవడంలో ప్రభుత్వ వైఫల్యం, ప్రజారోగ్య సమస్యలు, అలాగే దేశ సరిహద్దు భద్రత అంశం– ఇలా ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలు చాలా ఉన్నాయి. మరోపక్క అధికార పక్షం సైతం రకరకాల బిల్లులతో ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలో సమావేశాలు వేడిగా, వాడిగా జరిగేలా ఉన్నాయి. కరోనా థర్డ్‌వేవ్ భయాల నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశాలకు కొన్ని ప్రత్యేకతలున్నాయి. కేంద్ర మంత్రిమండలి పునర్వ్యవస్థీకరణ తరువాత వచ్చిన తొలి సమావేశాలు ఇవే. అలా పలువురు కొత్త మంత్రులు బాధ్యతలు స్వీకరించాక సభలో ప్రతిపక్షాలను తొలిసారి ఎదుర్కోవాల్సి వస్తోంది. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన ప్రాంతీయ పార్టీల చేతిలో బీజేపీ ఓటమి పాలయ్యాక జరుగుతున్న తొలి పార్లమెంట్ సమావేశాలూ ఇవే. అలా వీటికి ప్రాధాన్యం ఉంది. ప్రభుత్వం తన అజెండాను ముందుకు తీసుకురావాలనీ, ప్రతిపక్షాలు తమ వాణిని వినిపించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనీ ప్రయత్నించే వేళ... మొత్తం 19 రోజులు పార్లమెంట్ సమావేశం కానుంది. నిజానికి, గత ఏడాది కరోనా మహమ్మారి దేశం మీద



పడినప్పటి నుంచి పార్లమెంట్ సమావేశాలపై ఆ ప్రభావం గణనీయంగా పడింది. గత ఏడాది బడ్జెట్ సమావేశాలు, వర్షాకాల సమావేశాల మొదలు ఈ ఏటి బడ్జెట్ సమావేశాల దాకా మూడింటినీ నిర్ణీత వ్యవధి కన్నా ముందుగానే ముగించాల్సి వచ్చింది. నిరుటి శీతకాల సమావేశాలనైతే ప్రజారోగ్య సంక్షోభం రీత్యా అసలు జరపనే లేదు. అయితే, టీకాలు అందుబాటులోకి రావడం, ఎంపీలు, పార్లమెంట్ ఉభయసభల సిబ్బందిలో ఎక్కువ మంది టీకాలు వేయించుకోవడంతో ఈ తాజా వానాకాల సమావేశాలు మునుపటి కన్నా కాస్తంత దీర్ఘంగానే జరగవచ్చు. పని కొంత ముందుకూ సాగవచ్చు. ఈసారి అనేక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. ఇప్పటికే 38 దాకా బిల్లులు, 5 ఆర్డినెన్స్‌లు పార్లమెంట్ ముందు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బిల్లుల్లో 17 కొత్తవి. వీటిని సభలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సిద్ధమవుతోంది. దివాళా నియమావళిలో కొన్ని మార్పులు, డిపాజిట్ బీమా బిల్లు లాంటివి అనేకం వాటిలో ఉన్నాయి. 2008 నాటి 'లిమిటెడ్ లయబులిటీ పార్టనర్‌షిప్' (ఎల్ఎల్‌పీ) చట్టానికి కీలక సవరణను సైతం ప్రభుత్వం చేపట్టనుంది. విద్యుచ్ఛక్తి బిల్లు కూడా చర్చకు రానుంది. అయితే, క్రిప్టో కరెన్సీ – అధికారిక డిజిటల్ కరెన్సీకి సంబంధించిన మరో కీలక బిల్లు మాత్రం ఈ సమావేశాల్లో కూడా సభ ముందుకు రావడం లేదన్నది గమనార్హం. ప్రైవేట్ క్రిప్టో కరెన్సీలన్నిటినీ నిషేధించి, అధికారిక డిజిటల్ కరెన్సీ ఆరంభానికి సంబంధించిన విధివిధానాలను అందించడం ఆ బిల్లు లక్ష్యం. నిజానికి ఈ ఏటి బడ్జెట్ సమావేశాలకే ఆ బిల్లును లిస్టులో పెట్టారు. కరోనాతో సమావేశాలను కుదించడంతో అది రాకుండానే సమావేశాలు ముగిశాయి. ఆ బిల్లు పరిధినీ, పరిమితులనూ ప్రభుత్వం ఇంకా ఖరారు చేయాల్సి ఉండడంతో ఈసారీ అది ఆగినట్టు వార్త. ఇక, సెన్సార్ వివాదాల విషయంలో సినీవర్గం ఆశ్రయించే సెన్సార్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సహా అనేక ట్రిబ్యునళ్ళను ప్రభుత్వం కొద్ది నెలల క్రితం ఆర్డినెన్స్ ద్వారా రద్దు చేసిన విషయం తెలిసిందే. దానికి సంబంధించి ట్రిబ్యునల్ సంస్కరణల బిల్లు కూడా ఈసారి సభలో రానుంది. తల్లితండ్రుల, వృద్ధుల జీవనభృతి – సంక్షేమానికి సంబంధించిన సవరణ కూడా సర్కారు సభ ముందుకు తేనుంది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ సహా నాలుగు రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్నికల తర్వాత జరుగుతున్న ఈ తొలి సమావేశాల్లో ప్రతిపక్షాలు ప్రజల్లో పెరిగిన బలంతో, నైతికంగా రెట్టించిన ఉత్సాహంతో, ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. అలాగే తెలుగు రాష్ట్రాలకు సంబంధించి విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ, కృష్ణా జలాల పంపిణీ వ్యవహారం, ఇప్పటికీ అమలు కాని రాష్ట్ర విభజన హామీల లాంటివి పార్లమెంటులో ప్రస్తావనకు రావడం ఖాయంగా కనిపిస్తోంది. వాటికి ప్రభుత్వం ఎలాంటి సమాధానం, సంజాయిషీ ఇస్తుందో చూడాలి. ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడవే ఏ చట్టసభ సమావేశాలకైనా అర్థం, పరమార్థం. ప్రభుత్వం తాము చేపడుతున్న చర్యలను వివరించాల్సిందే. అదే సమయంలో క్షేత్రస్థాయిలోని లోటుపాట్లను ప్రతి పక్షాలు ఎత్తిచూపాల్సిందే. పరస్పరం సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రయత్నం చేయాలి. అలా కాకుండా వట్టి రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య విలువైన సభాసమయం వృథా అయితేనే సమస్య. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు కేవలం పాలకపక్షం మెరుపులకూ, ప్రతిపక్షాల ఉరుములకే పరిమితం కాకుండా ప్రజాసమస్యల పరిష్కార వేదిక కావాలన్నదే ఆకాంక్ష. సభ అలా సాగితే, ప్రజాస్వామ్యంలో అంతకన్నా కావాల్సింది ఏముంది!



# ఫేమస్ స్టైలిస్ట్ డైరెక్టర్ అవ్వబోతున్నాడట



బాలీవుడ్ సెలబ్రెటీల ఫేవరేట్ స్టైలిస్ట్ మనీష్ మల్హోత్రా గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లామర్ వరల్డ్ పై కాస్త అవగాహణ ఉండి.. సోషల్ మీడియాను ఫాలో అయ్యే ప్రతి ఒక్క ఇండియన్ కు ఈ పేరు ప్రముఖంగా పరిచయమే. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసే డ్రస్ ల కోసం ఎంతో మంది సెలబ్రెటీలు కూడా ఆసక్తి చూపిస్తూ ఉంటారు. బాలీవుడ్ స్టార్స్ తో పాటు అత్యంత ప్రముఖమైన సెలబ్రెటీలతో మాత్రమే ఈయన డీలింగ్స్ జరుగుతూ ఉంటాయి. బాలీవుడ్ కు చెందిన ప్రముఖుల వివాహాది శుభకార్యాలకు కూడా ఈయన మాత్రమే కాస్ట్యూమ్స్ ను డిజైన్ చేస్తాడనే టాక్ ఉంది. ఇండియన్ సినీ అభిమానులకు సుపరిచితుడు అయిన మనీష్ మల్హాత్రా మరింతగా ప్రేక్షకులకు చేరు అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటి వరకు ఈయన్ను స్టైలిస్ట్ గానే చూశాం. కాని ఇక మీద ఈయన్ను డైరెక్టర్ గా చూడబోతున్నాం. ఈయన డిజైన్స్ ఎంత అద్భుతంగా ఉంటాయో.. ఈయన చేయబోతున్న సినిమాలు కూడా అంతే అద్భుతంగా ఉంటాయేమో అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఫ్యాషన్ డిజైనర్ గా దేశ వ్యాప్తంగా సెలబ్రెటీలకు మోస్ట్ వాంటెడ్ గా పేరు దక్కించుకున్న ఈయన దర్శకుడిగా పరిచయం అవ్వడానికి ఇప్పటికే ఒక మంచి లవ్ స్టోరీని సిద్దం చేసుకున్నాడట. అందుకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ను కూడా పూర్తి చేసినట్లుగా చెబుతున్నారు. బాలీవుడ్ లో ఇప్పటికే పలువురు ఈయనకు అభిమానులు ఉన్నారు. కనుక ఈయన అడిగితే కాదనకుండా సినిమా చేసే హీరో మరియు హీరోయిన్స్ చాలా మంది ఉంటారు. కనుక ఈయన చిన్నా చితకా హీరోలు హీరోయిన్స్ తో కాకుండా స్టార్స్ తోనే సినిమా ను చేసే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ ఈ సినిమా ను నిర్మించేందుకు సిద్దం అయ్యాడు. బాలీవుడ్ స్టార్ మేకర్ గా ఈయనకు పేరు ఉంది. ఎంతో మంది స్టార్ కిడ్స్ ను హీరోలుగా హీరోయిన్స్ గా పరిచయం చేసిన ఘనత ఈయనది. ప్రస్తుతం ఉన్న స్టార్స్ లో పలువురు ఈయన కంపెనీ నుండి బయటకు వచ్చిన వారే అనడంలో సందేహం లేదు. అందుకే ఈయన్ను స్టార్ మేకర్ అంటారు. అలాంటి స్టార్ మేకర్ చేతిలో పడటం వల్ల ఈయనకు మంచి ఫ్యూచర్ ఉంటుందని కొందరు అంటున్నారు. కరణ్ జోహార్ బ్రాండ్ ఇమేజ్ మరియు మనీష్ మల్హోత్రా పేరుతో రాబోతున్న సినిమా ఖచ్చితంగా సంచలనంగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఈ సినిమా కు సంబంధించిన మరిన్ని వివరాలు ఒకటి రెండు వారాల్లో వచ్చే అవకాశం ఉందని బాలీవుడ్ మీడియా సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది. యంగ్ హీరో ఒకరు ప్రస్తుతం ఈ సినిమా కోసం సంప్రదించారనే వార్తలు వస్తున్నాయి. అన్ని విషయాలు అతి త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. స్టైలిస్ట్ గా దేశంలోనే నెం. 1 అయిన మనీష్ దర్శకుడిగా మంచి పేరు దక్కించుకుంటాడా చూడాలి.



## ఫ్యాన్స్ లో "టక్ జగదీష్" పై పెరుగుతున్న ఆసక్తి.!

నాచురల్ స్టార్ హీరోగా నటించిన లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ చిత్రం "టక్ జగదీష్". రీతూ వర్మ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని నాని హిట్ దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అన్ని వర్గాల ఆడియెన్స్ లో కూడా మంచి అంచనాలు నెలకొలుకున్న ఈ చిత్రం విడుదల కోసం సినీ వర్గాలు ముఖ్యంగా అభిమానుల్లో మరింత ఆసక్తి రేకెత్తుతుంది. అయితే గత కొన్ని రోజులు నుంచి ఇది మరింత ఎక్కువయ్యింది. ఎలాంటి అధికారిక క్లారిటీ లేదు కానీ ఈ జూలై 30 న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది అని చాలా మంది ఫిక్స్ అయ్యిపోగా అభిమానుల్లో కూడా ఒక రకమైన కన్ఫ్యూజన్ నెలకొంది. అందుకే ఈ చిత్రాన్ని ఎప్పుడు విడుదల చేస్తారు అన్న దానిపై అధికారిక క్లారిటీని కోరుకుంటున్నారు. మరి టక్ జగదీష్ రిలీజ్ డేట్ సస్పెన్స్ పై మేకర్స్ ఏదన్నా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఇక ఈ సాలిడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ కి థమన్ సంగీతం అందివ్వగా షైన్ స్క్రీన్ నిర్మాణ సంస్థ వారు నిర్మాణం వహించారు.

# అల్లు అర్హని నెక్స్ట్ సూపర్ స్టార్ గా ప్రకటించిన సమంత..!



భారతీయ సినిమా ఇండస్ట్రీలో కపూర్ ఫ్యామిలీ తరువాత.. ఒకే కుటుంబానికి చెందిన నాలుగు తరాల యాక్టర్స్ కలిగి ఉన్న ఏకైక ఫ్యామిలీగా 'అల్లు' వారు నిలిచారు. సమంత 'శాకుంతలం' సినిమాలో అల్లు అర్జున్ ముద్దుల కుమార్తె అల్లు అర్హ డెబ్యూ ఇస్తుండటం ద్వారా ఈ అరుదైన ఘనత సాధించారు. అల్లు రామలింగయ్య వారసత్వాన్ని అల్లు అరవింద్ కొనసాగిస్తే.. అల్లు అర్జున్ – అల్లు శిరీష్ ఆ లెగసీని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో నాల్గవ తరం నుంచి అల్లు అర్హా కూడా అడుగుపెట్టింది. క్రియేటివ్ డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్న పౌరాణిక ప్రేమగాథ "శాకుంతలం" చిత్రంలో సమంత అక్కినేని – మలయాళ హీరో దేవ్ మోహన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో ప్రిన్స్ భరత పాత్రలో నటిస్తున్న అర్హ.. గురువారం టీమ్ తో జాయిన్ అయింది. ప్రస్తుతం తన పోర్షన్ షూటింగ్ పూర్తి చేస్తున్న అర్హ.. అప్పుడే స్టార్ హీరోయిన్ సమంత ప్రశంసలు అందుకుంది. "ఆమె డైలాగ్స్ లన్నీ అర్థం చేసుకుని మొదటి టేక్ లోనే చెప్పేసింది. సూపర్ స్టార్ అవుతుంది. గాడ్ బ్లెస్" అని సమంత ఇన్స్టాగ్రామ్ వేదికగా అల్లు అర్హను ఫ్యూచర్ సూపర్ స్టార్ గా ప్రకటించింది. అర్హ బాబాయ్ అల్లు శిరీష్ కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆమె వారిని ప్రౌడ్ గా ఫీల్ అయ్యేలా చేస్తుందని చెబుతున్నారు. "ఒశాకుంతలం సినిమాలో ప్రిన్స్ భరత పాత్ర పోషించినందుకు మై బేబీ అల్లు అర్హ కు శుభాకాంక్షలు. ఖచ్చితంగా ఆమె మా అందరినీ గర్వపడేలా చేస్తుందని నేను అనుకుంటున్నాను" అని శిరీష్ పోస్ట్ చేశాడు. ఇక అల్లు అర్జున్ సైతం ట్విట్టర్ వేదికగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు."అల్లు ఫ్యామిలీ నాల్గవ తరం నుంచి అల్లు అర్హ 'శాకుంతలం' చిత్రంతో తెరంగేట్రం చేస్తుండటం మాకు గర్వకారణం. నా కూతురి డెబ్యూ కోసం ఇలాంటి2 బ్యూటిఫుల్ సినిమా ఇచ్చినందుకు గుణశేఖర్ గారు మరియు నీలిమ గుణ గారికి ధన్యవాదాలు. నేను సమంత తో పూర్తిగా భిన్నమైన ప్రయాణాన్ని కలిగి ఉన్నాను. తన సినిమాతో అర్హ అరంగేట్రం చూడటం ఆనందంగా ఉంది. 'శాకుంతలం' మొత్తం తారాగణం మరియు సిబ్బందికి నా శుభాకాంక్షలు" అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇకపోతే సోషల్ మీడియాలో తన ముద్దు ముద్ద మాటలతో ఆకట్టుకునే అల్లు అర్హ చేసిన 'అంజలి అంజలి' వీడియో సాంగ్ డిజిటల్ మీడియా ప్లాట్ ఫామ్ లపై 15 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. కెరీర్ ప్రారంభ దశలోనే తన టాలెంట్ తో ప్రశంసలు అందుకుంటోన్న అల్లు అర్హ.. భవిష్యత్ లో ఖచ్చితంగా సూపర్ స్టార్ అవుతుందని అల్లు ఫ్యాన్స్ అంటున్నారు.

# డేట్ లాక్ చేసి కౌంట్ డౌన్ మొదలెట్టిన మహేష్ ఫ్యాన్స్!




తేదీలు ఫిక్స్ చేశారు. కౌంట్ డౌన్ మొదలైంది. ఆ రెండు తేదీల్లో రచ్చ రచ్చే. ఇంతకీ డేట్ లాక్ చేసి రచ్చకు తెర తీస్తున్నది ఎవరు? అంటే.. సూపర్ స్టార్ మహేష్ ఫ్యాన్స్. ఇంతకీ ఏ తేదీలు లాక్ చేశారు? అంటే .. ఒకటి జూలై 30. ఆ రోజు సర్కార్ వారి పాట టీజర్ వస్తుంది. ఫ్యాన్స్ రచ్చ రచ్చ చేస్తారు. మళ్లీ ఆగస్టు 9 వస్తోంది. ఆరోజు మహేష్ బర్త్ డే .. ఆగస్టు 1 నుంచి మళ్లీ మరో లెవల్లో రచ్చ మొదలవుతుంది. ఇదంతా చెప్పేందుకు మహేష్ ఫ్యాన్స్ ఒక వీడియోని రెడీ చేసి సోషల్ మీడియాల్లో వదిలారు. ఇంకేం ఉంది అది జెట్ స్పీడ్ తో వైరల్ అయిపోతోంది. సర్కారువారి పాట ఫస్ట్ లుక్ కౌంట్ డౌన్ జూలై 30న మొదలవుతుందని .. బర్త్ డే కౌంట్ డౌన్ ఆగస్టు 1 నుంచి మొదలవుతుందని ఫ్యాన్స్ చాలా క్లారిటీ ఈ వీడియోలో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్ బెస్ట్ స్టేజ్ లో ఉన్నారు. సర్కార్ వారి పాట తర్వాత వరుసగా భారీ చిత్రాల లైనప్ ని ప్లాన్ చేశారు. ఇటీవలే స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ తో కలిసి తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు. అతడు (2005)– ఖలేజా (2010) తర్వాత ఇది హ్యాట్రిక్ మూవీ అవుతుంది. తాజా సమాచారం మేరకు.. ఈ చిత్రాన్ని విదేశాల్లో విస్తృతంగా చిత్రీకరించాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ సినిమా కథ చాలావరకు విదేశాలలో తిరుగుతుంది కాబట్టి చిత్ర బృందం యునైటెడ్ కింగ్ డమ్ లో కొన్ని పెద్ద షెడ్యూల్ లను ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం భారతదేశంలో పరిస్థితి బాగా లేనందున ఈ షెడ్యూల్ తో సినిమా ప్రారంభమవుతుంది. కోవిడ్ –19 రెండవ వేవ్ భారతదేశాన్ని ఇప్పట్లో వదిలేట్టు లేదు కాబట్టి యూకే ప్రయాణాన్ని తెలివిగా ప్లాన్ చేశారట. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ నిర్మిస్తాయి. ఈ చిత్రంలో శ్రీదేవి కుమార్తె జాన్వి కపూర్ కథానాయికగా నటించే అవకాశం ఉంది. సర్కారు వారీ పాట ను కూడా భారతదేశంలో ప్రతికూల పరిస్థితుల కారణంగా దుబాయ్ లో ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## మట్టిలో మాణిక్యాన్ని ఒడిసిపట్టిన డీఎస్పీ!



మన టాలీవుడ్ స్టార్ సంగీత దర్శకుల్లో రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కూడా ఒకరు. సంగీత ప్రపంచాన్ని తన అద్భుత పాటలతో రంజింపజేస్తూ వస్తున్న దేవీ కొత్త కొత్త టాలెంట్ లను వెలుగులోకి తీసుకురావడంలో కూడా ముందు ఉంటారు. అయితే గత కొన్ని రోజులు కితమే తెలంగాణా రాష్ట్ర మంత్రి కేటీఆర్ తన దృష్టికి వచ్చిన యువ గాయని వీడియో చూసి దేవీ ట్యాగ్ చేసి సాయం అడగ్గా..అందుకు దేవీ తప్పకుండా ఆమె కోసం కనుక్కుంటానని మాట ఇచ్చి ఇప్పుడు దానిని నిజం చేసి చూపించాడు. ఆమె పూర్తి వివరాలు సేకరించి తన తమిళ సింగింగ్ షో ద్వారా వెలుగులోకి తీసుకొచ్చామని తెలిపాడు. తన పేరు శ్రావణి అని మెదక్ జిల్లాకి చెందిన ఆమె అద్భుతంగా పాడింది అని కొనియాడాడు. మరి ఈ సందర్భాన్ని కేటీఆర్ కి గుర్తు చేస్తూ తాను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాని తెలుపగా కేటీఆర్ కూడా ఆనందం వ్యక్తం చేసారు.



# ఆ విషయంలో మహేష్ ను సతీమణి నమ్రత కన్విన్స్ చేసిందట..!



సూపర్ స్టార్ మహేష్ బాబు అటు సినిమాలతో ఇటు కమర్షియల్ యాడ్స్ తో బిజీబిజీగా గడుపుతుంటారు. అదే సమయంలో ఫ్యామిలీతో కూడా స్పెండ్ చేస్తుంటారు. ఇక మహేష్ సతీమణి నమ్రత శిరోద్కర్ కూడా గతంలో హీరోయిన్ గా చేసి ఉండటంతో.. పిల్లలతో ఫ్యామిలీ అంతా ఒకే స్క్రీన్ పై చూడాలని అభిమానులు ఆశ పడుతుంటారు. అయితే ఈ కల 2019 దీపావళి సందర్భంగా వచ్చిన 'సాయి సూర్య డెవలపర్స్' టీవీ యాడ్ ద్వారా సాకారం అయిందని చెప్పాలి. ఈ యాడ్ లో మహేష్ తో పాటుగా భార్య నమ్రత – కొడుకు గౌతమ్ కృష్ణ – కూతురు సితార కలిసి నటించారు. ముప్పై సెకన్ల పాటు ఉండే ఈ కమర్షియల్ ప్రకటన యూట్యూబ్ లో మిలియన్ల వ్యూస్ రాబట్టి సూపర్ సక్సెస్ అయింది. మహేష్ ఫ్యామిలీ మొత్తాన్ని ఒకే స్క్రీన్ పై చూడడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు. అయితే సూపర్ స్టార్ ఫ్యామిలీని ఒక యాడ్ లో చూపించింది యాడ్ ఫిల్మ్ మేకర్ యమునా కిషోర్ అని చాలా తక్కువ మందికే తెలుసు. తాజాగా యమునా కిషోర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మహేష్ బాబు ఫ్యామిలీతో కమర్షియల్ యాడ్ చేసిన నాటి సంగతులను వివరించాడు. అప్పటికే అదే కంపెనీ కోసం మహేష్ తో ఓ సోలో యాడ్ చేశానని.. కుటుంబం మొత్తంలో యాడ్ చేయాలనే ఆలోచన తనదే అని తెలిపారు. చేస్తారా లేదా అనే డౌట్ ఉన్నప్పటికీ ఒకసారి ప్రయత్నించి చూద్దామని.. ఈ ప్రపోజల్ ని హీరో ఫ్యామిలీ ముందు పెట్టానని అన్నాడు. "నమ్రత మేడమ్ కూడా ముందు కన్విన్స్ అవ్వలేదు. నేను యాక్ట్ చేసి కొన్నేళ్లు అయింది. ఇప్పుడు ఎందుకులే వద్దు అన్నారు. మహేష్ బాబు గారు చాలా రోజులు కన్విన్స్ అవలేదు. ఏదైనా సోలోగా సింపుల్ కాన్సెప్ట్ తీసుకోవచ్చు కదా అని చెప్పేవారు. కానీ అది రొటీన్ గా ఉంటుంది సార్. నన్ను నమ్మండి అని చెప్పి రెండు నెలలు గ్రౌండ్ వర్క్ చేసి ఫ్రేమ్ బై ఫ్రేమ్ ప్రతీ విషయం పై నమ్మకం కలిగించిన తర్వాతే షూట్ కి వెళ్ళాం" అని కిషోర్ తెలిపారు. మహేష్ బాబు ఫ్యామిలీ అంతా నటిస్తున్నారు అంటే అంచనాలు ఉంటాయని.. అందులోను భార్యా పిల్లలతో కలిసి నటించడం అనేది చాలా సెన్సిటివ్ టాపిక్ కాబట్టి బాగా ఆలోచించారని కిషోర్ చెప్పాడు. "ఈ విషయంలో ముందు నన్ను నమ్మింది నమ్రత గారు. దీని గురించి మహేష్ గారికి చెప్పి చాలా వరకు నాకు సపోర్ట్ గా నిలిచారు. కొన్ని రోజుల తర్వాత మహేష్ గారికి కూడా నమ్మకం కలిగింది" అని చెప్పుకొచ్చాడు. యాడ్ చేసిన తర్వాత ఓ ఇంటర్వ్యూలో దీని గురించి చాలా గొప్పగా చెప్పారని.. నా ఫ్రెండ్ యమున కిషోర్ నన్ను కన్విన్స్ చేసారని చెప్పారని.. అప్పుడు నేను పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని అనుకున్నామని యాడ్ ఫిలిం మేకర్ తెలిపారు. రెండు నెలల గ్రౌండ్ వర్క్ చేసిన ఆ యాడ్ ని 4 గంటల్లో తీసామని.. అన్ని షాట్స్ ఫ్యామిలీ అంతా సింగిల్ టేక్ లో చేసేశారని.. యాడ్ సూపర్ హిట్ అయిందని కిషోర్ చెప్పారు. ఇకపోతే మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలసి నటించిన ఆ ముప్పై సెకండ్ల యాడ్ కోసం ఏకంగా ఆరు కోట్ల వరకు తీసుకున్నారని అప్పట్లో బాగా ప్రచారం జరిగింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com